# కర్నూలు | నంద్యాల వార్త

27 ఆగస్టు , 2024 మంగళవారం పేజీలు 4


## శ్రీశైల మల్లన్నక్షేత్రంలో భక్తులతో కిటకిటా..



**శ్రీశైలంప్రాజెక్టు, ఆగస్టు26, ప్రభాతవార్త**

అష్టదశ జ్యోతిర్లింగ క్షేత్రమైన శ్రీశైల మహాపుణ్యక్షేత్రం సోమవారంనాడు కృష్ణాష్టమిని పురస్కరించుకోని భక్త జనసందోహంతో రద్దితో క్యూలైన్లన్ని నిండిపోయాయి. భక్తులు పెద్ద సంఖ్యాలో శ్రీశైలంకు తరలివచ్చారు. శ్రీశైలం రహదారులన్ని వాహనాలతో కిక్కిరిసిపోయాయి. అదే విధంగా శ్రీశైలంకు చేరుకున్న భక్తులు ఎంతో భక్తి శ్రద్దలతో ముందుగా తమ మ్రొక్కులను తీర్చుకునేందుకు పాతళగంగలో పుణ్యస్నానాలు అచరించి తలనీలాలు సమర్పిస్తూ తదుపరి శ్రీస్వామిఅమ్మవార్ల దర్శనం కోరకు క్యూలైన్ల వద్దకు చేరుకుంటున్నారు. కాగా మల్లన్న దర్శనబాగ్యం కొరకు భక్తుల సంఖ్యా పెరగడంతో ఆలయంలోని క్యూలైన్లన్ని నిండిపోయాయి. క్యూలైన్లలో వేచి ఉండే భక్తులకు అల్పాహారం అందజేయడం జరుగుతుంది. ఈక్రమంలోనే దర్శనబాగ్యం కోరకు వచ్చిన భక్తులకు దేవస్థానం అదికారులు ఎటువంటి ఇబ్బందులు తలేత్తకుండా ఏర్పాట్లను చేసారు. అదే విధంగా భక్తుల ఏర్పాట్లపై దేవస్థానం కార్యనిర్వహణాదికారి డి.పెద్దిరాజు అదికారుల నుండి ఎప్పటికప్పుడు క్షేత్రస్థాయిలో పరిశీలించడం జరుగుతుంది. కాగా భక్తుల రద్దితో పురవీదులన్ని సందడి చెస్తున్నాయి.

## మదర్ థెరిసా సేవలు.. మరువలేనివి..!

### - మాజీ రాజ్యసభ్యులు టీజీ వెంకటేష్

**కర్నూలు విద్య, ఆగస్టు 26, ప్రభాతవార్త:** నోబెల్ బహుమతి గ్రహీత మదర్ థెరిసా సేవలు మరువలేనివని మాజీ రాజ్యసభ సభ్యులు టీజీ వెంకటేష్ అన్నారు. మదర్ థెరిసా 114వ జయంతి ఉత్సవాలను పురస్కరించుకొని సోమవారం ఆమె విగ్రహానికి పూలమాలలు వేసి టీజీ వెంకటేష్ ఘనంగా నివాళ్లు అర్పించారు. ఈసందర్భంగా టీజీ వెంకటేష్ మాట్లాడుతూ దేశానికి సేవలు చేసిన వారిని సందర్భానుసారంగా స్మరించుకోవాల్సిన అవసరం ఉందన్నారు. భారతదేశంలో ఎటువంటి సౌకర్యాలు లేని సమయంలో ప్రజలకు విద్య, వైద్యం అందించేందుకు మదర్‌థెరిసా ఎంతగానో కృషిచేసిందన్నారు. ఈసందర్భంగా కర్నూలు శివారు ప్రాంతంలో ఉన్నటువంటి అభయగిరి అనాధ శరణాలయానికి 72 వేల రూపాయల విరాళాన్ని అభయగిరి నిర్వాహకులకు టీజీ వెంకటేష్ అందజేశారు. ఈకార్యక్రమంలో మాజీ కార్పొరేటర్ సురేంద్ర, విజయకుమార్‌రెడ్డి, అభయగిరి అనాధ శరణాలయం చిన్నారులు పాల్గొన్నారు.



## ప్రమాదకరంగా శివభాష్యం సాగర్ ప్రాజెక్టు జలాలు

**కొత్తపల్లి, ఆగష్టు 26, ప్రభాతవార్త:** మండల పరిధిలోని కొత్తపల్లి, గువ్వలకుంట్ల, పాలెంచెరువు, కురుకుంద చెరువులకు, నల్లమల అటవీ ప్రాంతంలోని శివ భాష్యం సాగర్ ప్రాజెక్టు నుంచి అధికారులు జలాలను విడుదల ప్రతియేటా చేస్తారు. అందులో భాగంగానే కురుకుందా చెరువును నింపేందుకు మూడు రోజుల క్రిందట ప్రాజెక్టు నుంచి నీటి విడుదలను చేశారు. అయితే సోమవారం జలాల ప్రవాహం ఎక్కువకావడంతో ప్రమాదకర స్థాయిలో ప్రాజెక్టు జలాలు ప్రవహిస్తున్నాయి. కాల్వకు ఏర్పాటు చేసిన బ్రిడ్జిలపై నీరు ఉప్పొంగి ప్రవహిస్తుంది. ప్రక్కన కూడ నీరు పారుతూ కాల్వ కోతకు గురవుతుంది. జలాలు ఎక్కువగా ప్రవహిస్తుండడంతో రైతులు సాగుచేసిన పొలాల్లోకి నీరు వచ్చిచేరుతుంది. ఎక్కడ పొలాలు దెబ్బతింటాయోనని రైతన్నలు ఆందోళన చెందుతున్నారు. పంట పొలాలు కాపాడుకోవాలంటే ప్రాజెక్టు అధికారులు నీటి విడుదలను తగ్గించాలని రైతులు కృష్ణారెడ్డి, వెంకటేశ్వర్లు, మోషన్న, బాలన్న, పాలెం వెంకటేశ్వర్లు కోరుతున్నారు. నీటి ప్రవాహాన్ని తగ్గించకపోతే ప్రాజెక్టు అధికారులే పంటలకు నష్టపరిహారం చెల్లించాల్సి వస్తుందన్నారు.



## నష్టం వాటిల్లకుండా వంతెనను నిర్మించాలి

### - కర్ణాటక మంత్రికి రైతుల విన్నపం

**మంత్రాలయం, ఆగస్టు 26, ప్రభాతవార్త:** మంత్రాలయం నియోజకవర్గంలోని కౌతాళం మండలం కుంబళనూరు, కర్ణాటకలోని చీకలపర్వి గ్రామాలమధ్య తుంగభద్ర నదిపై కర్ణాటక ప్రభుత్వం నిర్మించనున్న బ్రిడ్జకం బ్యారేజీని రైతులకు నష్టం వాటిల్లకుండా నిర్మించాలని కౌతాళం మండలంలోని కుంబళనూరు, నదిచాగి, కుంబళనూరు క్యాంపు రైతులు కర్ణాటక చిన్ననీటి పారుదలశాఖ మంత్రి బోసరాజు, మాన్వి ఎంఎల్ఏ హంపయ్యకు విన్నవించారు. సోమవారం మంత్రి, ఎంఎల్ఏలు తుంగభద్రి నదివద్ద నూతనంగా నిర్మిస్తున్న వంతెన ప్రాంతాన్ని పరిశీలించారు. ఈ సందర్భంగా రైతులు ప్రత్యేకంగా వారిని కలిసి తమ పొలాలకు సమస్య రాకుండా చూడాలని కోరారు. ఈ వంతెన నిర్మాణం వలన నష్టం రాకుండా ఏపి, కర్ణాటక ప్రభుత్వాలు చర్చలు జరిపి మాకున్యాయం చేయాలన్నారు. సుమారు రూ. 397 కోట్లతో ఈ వంతెనను నిర్మిస్తున్నారు. అనంతరం మూడు గ్రామాల రైతులు మంత్రికి వినతిపత్రం అందజేశారు. తప్పకుండా రైతులకు నష్టం వాటిల్లకుండా న్యాయం చేస్తామని మంత్రి రైతులకు హామీ ఇచ్చారు. వీరివెంట నదిచాగి రామన్నగౌడ, తొగట నాగరాజు, లింగన్నగౌడ, పక్కిరయ్య, చంద్రన్న, మల్లికార్జున, వలి, చిన్న, యంకన్నబాబు, అనిల్ తదితరులు ఉన్నారు.



## అంగరంగ వైభవంగా.. సిద్దేశ్వరస్వామి రథోత్సవం

- రథోత్సవాన్ని తిలకించేందుకు వేలాదిగా తరలివచ్చిన భక్తులు
- సిద్దరామేశ్వరస్వామిని దర్శించుకున్న భక్తులు

**ఆలూరు రూరల్, ఆగస్టు26, ప్రభాతవార్త:** ఆలూరు పట్టణంలో వెలసిన శ్రీ సిద్దరామేశ్వరస్వామి రథోత్సవం అంగరంగ వైభవంగా సాగింది. ఉదయం స్వామివారికి గంగ పూజా, కుంకుమార్చన, బిల్వ పూజా, రుద్రాభిషేకం, మహా మంగళహారతి ఇచ్చి స్వామివారికి ధూపదీప నైవేద్యంతో పూజలు నిర్వహించారు. భక్తులకు అన్నదానం నిర్వహించారు. సాయంత్రం స్వామివారి మూలవిగ్రహాన్ని రథం పై ఉంచి ఎదురుగా బసవన్న గుడి వరకు రథోత్సవం నిర్వహించారు. ప్రతి సంవత్సరం మాదిరిగానే వీరశైవ లింగాయత్‌ల తరుపున శివాలయం నుండి భారీ గజమాలతో రథోత్సవం వరకు తీసుకువెళ్లి రథోత్సవానికి గజమాలను సమర్పించారు. ఈ కార్యక్రమంలో వీరశైవ లింగాయత్‌ల తరుపున జీరా గౌడ, శివ, ఈశ్వర్ గౌడ్, గజేంద్ర గౌడ్, ఆనంద్ తదితరులు పాల్గొన్నారు.





## అమ్మో పెద్దాసుపత్రిలో జి.వార్డు..!

: జి.వార్డుకు వెల్లితే లేని రోగం వస్తుందోయ్
: ఇక్కడ ఎవరి పనులు వారు చేసుకోవాలి
: జి.వార్డులో రోగులే అటెండర్లు..!

**నంద్యాల, అగస్టు 26, ప్రభాతవార్తప్రతినిధి**

నంద్యాల జిల్లా ఏరియా పెద్దా సుపత్రి పేరుకు మాత్రమే పెద్దా సుపత్రి కాని.. అక్కడున్న వార్డు లోకి వెల్లితే లేని రోగాలు కొని తెచ్చుకోవాల్సి వస్తుందని ఆ వార్డు లో ఎవరు అటెండర్లు, స్వీపర్లు ఉండరు ఎవరి పనులు వారు చేసుకోవాల్సిందేటా. ఇక్కడ రోగులే అటెండర్లు అవుతారు. నంద్యాల ప్రభుత్వ ఆసుపత్రిలో జి.వార్డు అపరిశుభ్రతకు నిలయంగా మారింది. అక్కడికి వెల్లితే మనకు ఉన్న రోగము కథ దేవుడు గాని లేక మరొక రోగము మనమే కొని తెచ్చుకుంటున్నామని రోగులు అంటున్నారు. ఈ వార్డు అసుపత్రి వెనుక బాగాన ఉంది. అక్కడికి ఎవరు ఉన్నత స్థాయి సిబ్బంది కూడా వెల్లరు ఎందుకు కంటే ఈవార్డు ఆసుపత్రిలో ఒక బాగమే అయిన కూడా విసిరి పారవేసినట్లు ఉండటముతో దాని శుభ్రత తదితర వాటిని ఎవరు పట్టించుకోవడము లేదు. ముఖ్యంగా వార్డు పక్కనే పెద్ద మురికి కాలువ దర్శనము ఇస్తున్నది దాని నుండి దురు వాసన వెదజల్లుతున్నా ఎవరు అటు వైపు తొక్కి చూడటము లేదు. అలాగే ఈ వార్డులోకి ఎవరైన రోగులు వెల్లితే వారు ఏ రోగమైతే బాగు అవుతుందని వెళ్లుతారో దానికి బదులు గిఫ్టు ఇచ్చినట్లు మరొక రోగము వస్తుందని



అంటున్నారు. అలాగే అక్కడకు ఆసుపత్రిలో పని చేసే స్వీపర్లు, అటెండర్లు ఎవరు రారు. రోగముతో పోయిన రోగులే మంచాల మీద బెడ్‌సీట్లు ఇతర పనులు చేసుకోవాల్సి వస్తుంది. మరి అక్కడ వంద లాది మంది సిబ్బంది పని చేస్తున్నారు కాని జి.వార్డుకు ఎవరు రారు. అందుకే రోగులే వారి పనులు వారు చేసుకోవాల్సిన దుస్థితి దాపురిస్తుంది. నెల నెలా లక్షల రూపామయలు జీతాలు రూపము లో తీసుకు ంటున్నారు. కాని రోగులకు సేవ మాత్రము చెయ్యడము లేదు. 6గంటలు దాటితే సరి అక్కడ దోమల రోగులను జలగలాగా పీక్కుతుంటున్నాయి. ఇదేమంటే అక్కడున్న మురికి కాలువలే కారణము ఇకనైనా ఆసుపత్రి సూపడెంటు అటు వైపు వెల్లి రోగులు బగాగోలు చూడాలని కోరుతున్నారు.



## జీఎన్ఎస్ఎస్ నుండి.. నీటి విడుదల

### - స్వయంగా తానే గేట్లు ఎత్తి నీటిని వదిలిన మంత్రి బీసీ జనార్ధన్‌రెడ్డి





**బనగానపల్లెరూరల్, ఆగస్టు26, ప్రభాతవార్త:** బనగానపల్లె మండలంలోని చెరువుపల్లె గ్రామంలో గాలేరు నగరి సుజల స్రవంతి నుండి అక్కాజమ్మ చెరువుకు రాష్ట్ర రోడ్లు, భవనాలు, మౌలిక సదుపాయాలు మరియు పెట్టుబడుల శాఖ మంత్రి బీసీ జనార్ధన్‌రెడ్డి తానే స్వయంగా గేట్లు ఎత్తి సోమవారం నీటిని విడుదల చేశారు. ఈ మేరకు అక్కాజమ్మ చెరువుకు నీరు విడుదల చేసేందుకు వచ్చిన మంత్రి బీసీ జనార్ధన్‌రెడ్డికి చెరువుపల్లె గ్రామ ప్రజలు ఘనస్వాగతం పలికి పూలమాలవేసి సత్కరించారు. ఈ కార్యక్రమంలో భాగంగా మంత్రి బీసీ జనార్ధన్‌రెడ్డి మాట్లాడుతూ గత తెలుగుదేశం ప్రభుత్వ హయాంలో లిఫ్ట్ ఇరిగేషన్‌లో భాగంగా అక్కాజమ్మ చెరువుకు నీటిని లిఫ్ట్ చేయడం జరిగిందని గుర్తు చేశారు. గడిచిన ఐదు సంవత్సరాల్లో వైకాపా ప్రభుత్వ హయాంలో ఈ లిఫ్ట్ ఇరిగేషన్‌ను విస్మరించడం జరిగిందని ఆయన ఆరోపించారు. దీంతో రైతన్నలు వారు పండించే పంటలకు నీరులేక ఎన్నో రకాల ఇబ్బందులను ఎదుర్కొన్నరన్నారు. కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు ఆంధ్రప్రదేశ్ రాష్ట్రాన్ని సస్యశ్యామలం చేసే దిశలో భాగంగా ప్రతి ఎకరాకు సాగునీరు అందించాలని నిర్ణయించడం జరిగిందన్నారు. అందులో భాగంగానే జుర్రేరు నుంచి దద్దణాలకు లిఫ్ట్ చేయడం జరుగుతుందని అదే విధంగా అక్కాజమ్మ చెరువుకు జీఎన్ఎస్ఎస్ ద్వారా నీటిని విడుదల చేస్తున్నామని ఆయన తెలిపారు. జీఎన్ఎస్ఎస్ నుండి అక్కాజమ్మ చెరువుకు నీటిని విడుదల చేయడంతో గ్రామ ప్రజలు, స్థానిక నాయకులు, రైతులు హర్షం వ్యక్తం చేస్తూ తమ ఆనందాన్ని మంత్రి బీసీ జనార్ధన్‌రెడ్డితో పంచుకున్నారు. అనంతరం మంత్రి బీసీ జనార్ధన్‌రెడ్డి జీఎన్ఎస్ఎస్ ఎత్తిపోతం పథకం వద్ద మోటర్లకు ప్రత్యేక పూజలు నిర్వహించారు. తదనంతరం మోటర్లను స్విచ్ ఆన్‌చేసి అక్కాజమ్మ చెరువుకు నీటిని విడుదల చేశారు. ఈ కార్యక్రమంలో ఇరిగేషన్ అధికారులు, గ్రామ ప్రజలు, రైతులు, తేదేపా నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

## కూలి యాప్‌ను ఆవిష్కరించిన మంత్రి టీజీ భరత్

**కర్నూలు హాస్పిటల్, ఆగష్టు 26, ప్రభాతవార్త:** ప్రజలకు అన్నిరకాల సేవలను చేర్వచేసేందుకు రూపొందించిన కూలి యాప్‌ను రాష్ట్ర పరిశ్రమలు, వాణిజ్యం, ఫుడ్ ప్రాసెసింగ్ శాఖ మంత్రి టీజీ భరత్ అవిష్కరించారు. కర్నూలులోని రాం ఇండియా స్మార్ట్ డిజిటల్ సొల్యూషన్ ప్రైవేట్ లిమిటెడ్ కంపెనీ ఈ కూలి యాప్‌ను తీసుకువచ్చింది. వివిధ గ్రామాల్లో ఉన్న ప్రజలకు టైలరింగ్, ప్లంబర్, మెడికల్, కిరాణం స్టోర్, హోటల్, రోజువారి కూలి, పాల ఉత్పత్తులు, లాయర్స్ ఇలా తదితర సేవలన్ని సులబంగా అందుబాటులో తీసుకురావాలన్న ఉద్దేశంతో దీన్ని తీసుకువచ్చారని మంత్రి చెప్పారు. టెక్నాలజీని అందిపుచ్చుకొని కొత్తయాప్‌లు తీసుకురావడం సంతోషించే విషయమన్నారు. కార్యక్రమంలో కంపెనీ మేనేజింగ్ డైరెక్టరు కళ్యాణ్ తదితరులు పాల్గొన్నారు.



## మనం నిమిత్త మాత్రులం.. చేయించేది అంతా ఆయనే : మంత్రి

**నంద్యాల, ఆగష్టు 26, ప్రభాతవార్త ప్రతినిధి**

మనము ఈ లోకములో కేవలము నిమిత్త మాత్రులము చేసేది చేయించేది అంతా పరమాత్ముడేనని రాష్ట్ర న్యాయశాఖ, ముస్లీం సంక్షేమ శాఖ మంత్రి యన్‌య ండి ఫరూక్, మాజీ యంయల్‌ఎ బైరెడ్డి రాజశేఖ రెడ్డిలు అన్నారు. శ్రీకృష్ణాష్టిమి పండుగను పురస్కరించుకుని స్థానిక పద్మావతి నగరులో ఉన్నశ్రీకృష్ణుని దేవాలయంలో శ్రీకృష్ణ టెంపుల్ కమిటి సభ్యులు మరియు వారి మిత్రబృందము అద్వర్యంలో జరిగిన కృష్ణాష్టిమి వేడుకల్లో మంత్రి ఫరూక్, మాజీ యంయల్‌ఎ బైరెడ్డి రాజశేఖరరెడ్డి కార్యదరిశ యన్‌యండి ఫిరోజ్ పాల్గొన్నారు. ఈసందర్భంగా మంత్రి ఫరూక్ బైరెడ్డిలు మాట్లాడుతూ శ్రీకృష్ణ జన్మాష్టమి పర్వదినం సందర్భముగా ఇక్కడికి రావడము చాలా సంతోషముగా ఉందని ముందుగా ప్రజలందరికి కృష్ణాష్టిమి శుబాకాంక్షలు తెలిపారు. అ శ్రీకృష్ణ భగవానుడు ప్రతి కుటుంబాన్ని అనందంతో అరోగ్య ంతో ఐశ్వర్యంలో అశీర్వదించాలని మనసారా కోరుకుంటున్నామన్నారు. గీతాసారంతో జీవితసారం చెప్పిన



శ్రీకృష్ణ పరమాత్ముడిని స్మరించు కోవడము అంటే మన కర్తవ్యాన్ని మనం గుర్తుచేసుకుని ముందుకు సాగడమేన న్నారు. ఏ విషయంలో అయినా మనకు స్ఫూర్తినిచ్చే శ్రీకృష్ణ తత్వాన్ని సరిగ్గా అర్థము చేసుకుంటే ప్రతి అంశంలో మనం విజయం సాదించవచ్చుఅన్నారు. అందుకు మనము కేవలము నిమిత్త మాత్రులమే చేసేది, చేయించేది అంతా అయనే అన్నారు. కృష్ణాష్టిమి సందర్భముగా అనీలమేగశ్యాముని కృపా కటాక్షం రాష్ట్రంపై నంద్యాలపై సదా ఉండాలని కోరుకుంటు నామనా న్నరు. అనంత రము కమిటి సభ్యులు ముఖ్య అతిదులైన మంత్రి యన్‌యండి ఫరూక్, మాజీ యంయ ల్‌ఎ బైరెడ్డి రాజశేఖరెడ్డి రాష్ట్ర కార్యదర్శి యన్‌యండి ఫిరోజ్‌లను ఘనంగా సన్మానించారు.

## సురక్షితంగా గమ్యస్థానాలకు చేరవేస్తాం

: టిడిపి ప్రభుత్వంలో ప్రయాణికులకు మెరుగైన సౌకర్యాలు కల్పిస్తాం
: శ్రీశైలం నియోజకవర్గం ఎంఎల్‌ఏ బుడ్డా రాజశేఖరరెడ్డి



**ఆత్మకూరు, ఆగష్టు26, ప్రభాతవార్త:** టిడిపి ప్రభుత్వంలో ఆర్‌టిసి ప్రజా రవాణా శాఖ ఆధ్వర్యంలో ప్రయాణికులకు మెరుగైన సౌకర్యాలు కల్పిస్తామని శ్రీశైలం నియోజకవర్గం ఎంఎల్‌ఏ బుడ్డా రాజశేఖరరెడ్డి అన్నారు. సోమవారం పట్టణంలోని ఆత్మకూరు ఆర్‌టిసి బస్టాండ్‌లో రెండు బస్సులను ప్రారంభించారు. అనంతరం బస్టాండ్ ఆవరణంలో నెలకొన్న సమస్యలను తెలుసుకునేందుకు ఆర్‌టిసి డిఎం మహేంద్రుడుతో కలసి అభివృద్ధి పనులపై అడిగి తెలుసుకున్నారు. ప్రయాణికులకు మినరల్ వాటర్ ప్లాంట్, మరుగుదొడ్లు, ఇతర సౌకర్యాలు కల్పించే విదంగా ప్రభుత్వం ముందుకెళుతుందని అన్నారు. రాబోయో భవిష్యత్‌లో ఆత్మకూరు బస్టాండ్ కొత్త అంగులతో అభివృద్ధి చేసే దిశగా కృషి చేస్తానని ప్రయాణికులకు భరోసా కల్పించారు. ఈ కార్యక్రమంలో టిడిపి పట్టణ అధ్యక్షులు వేణుగోపాల్, ప్రధాన కార్యదర్శి అబ్దులాపురం బాష, మండల అద్యక్షులు శివప్రసాద్‌రెడ్డి, మైనార్టీ రాష్ట్ర సీనియర్ నాయకులు నాగూర్‌ఖాన్, శ్రీశైలం నియోజకవర్గం క్లస్టర్ ఇంచార్జ్ బన్నూరు రామలింగారెడ్డి, కంచర్ల గోవిందరెడ్డి, మల్లికార్జునరెడ్డి, పార్టీ నాయకులు, కార్యకర్తలు, ఆర్‌టిసి ఉద్యోగులు, తదితరులు పాల్గొన్నారు.

# బీసీ గుర్రెడ్డి జ్ఞాపకార్థం గత 30 సంవత్సరాలుగా విద్యార్థులకు దుస్తుల పంపిణీ

- తన సొంత నిధులు రూ.1.20లక్షలు వెచ్చించి దుస్తుల పంపిణీ
- కీ.శే.బీసీ గుర్రెడ్డి, బీసీ లక్ష్మమ్మల కష్టాలను గుర్తుచేసిన బీసీ రాజారెడ్డి
- తమ తల్లిదండ్రుల స్ఫూర్తితోనే పలు సేవ కార్యక్రమాలు
- బనగానపల్లె గ్రామ పంచాయతీ మాజీ సర్పంచ్ బీసీ రాజారెడ్డి

**బనగానపల్లెరూరల్, ఆగస్టు26, ప్రభాతవార్త:** తమ తండ్రి గారైన కీ.శే.బీసీ గుర్రెడ్డి జ్ఞాపకార్థం గత 30 సంవత్సరాల నుంచి చదవుకునే పేద విద్యార్థులకు ప్రతి ఏటా దుస్తులను నిర్విఘ్నంగా పంపిణీ చేయడం జరుగుతుందని బనగానపల్లె గ్రామ పంచాయతీ మాజీ సర్పంచ్ బీసీ రాజారెడ్డి పేర్కొన్నారు. ఈ మేరకు బనగానపల్లె పట్టణంలోని డాల్ఫిన్స్ కిడ్స్ పాఠశాలలో చదువుతున్న 160 మంది విద్యార్థులకు తమ సొంత నిధులు రూ.1.20లక్షలు వెచ్చించి దుస్తులను పంపిణీ చేయడం జరిగిందని బీసీ రాజారెడ్డి తెలియజేశారు. ముందుగా బీసీ రాజారెడ్డి పాఠశాల ఆవరణంలోకి చేరుకోగానే డాల్ఫిన్స్ స్కూల్ యాజమాన్యం, సిబ్బంది, విద్యార్థులు పూలమాలలతో సత్కరించి ఘనంగా స్వాగతం పలికారు. అలాగే బీసీ రాజారెడ్డి పై పూలవర్షం కురిపించారు. ఈ కార్యక్రమంలో అహమ్మద్ హుస్సేన్, నుసి విష్ణువర్ధన్‌రెడ్డి, గోపాల్‌రెడ్డి, పాఠశాల సిబ్బంది, విద్యార్థులు వారి తల్లిదండ్రులు తదితరులు పాల్గొన్నారు.




# జీఓ 117, 128లను రద్దు చేయాలని ఎమ్మెల్యే బుడ్డాకు వినతి

**వెలుగోడు, ఆగస్టు 26, ప్రభాతవార్త:** ఆంధ్రప్రదేశ్ టీచర్స్ ఫెడరేషన్ రాష్ట్ర సంఘం పిలుపుమేరకు సోమవారం ఆ సంఘం నాయకులు శ్రీశైలం నియోజకవర్గ ఎమ్మెల్యే బుడ్డా రాజశేఖర్‌రెడ్డికి వినతిపత్రం సమర్పించారు. ఈసందర్భంగా వారు విద్యా వ్యవస్థకు గొడ్డలిపెట్టుగా మారిన జిఓ నం.117, 128లను రద్దుచేయాలని, పాఠశాలల్లోని ఉపాధ్యాయులనుకొరతను తీర్చడానికి సర్దుబాటు ప్రక్రియను కాకుండా అర్హులైన ఉపాధ్యాయులకు పదోన్నతులు కల్పించడం ద్వారా ఖాళీలను భర్తీచేయాలని, పాఠశాలల్లో కేవలం ఇంగ్లీషు మాధ్యమంలోనే కాకుండా తెలుగు మాధ్యమంలో కూడ సామాంతరంగా కొనసాగించాలని నూతనంగా సిబిఎస్ఈ సిలబస్‌లోకి మార్చిన పాఠశాలలను తిరిగి స్టేట్ సిలబస్‌లోకి మార్చాలని కోరుతూ ఈసమాచారాని మానవ వనరుల శాఖ మంత్రి నారా లోకేష్ దృష్టికి తీసుకెళ్లాలని వారు కోరారు. ఈకార్యక్రమంలో నంద్యాల జిల్లా అధ్యక్షులు ఎం రామచంద్రారెడ్డి, ప్రధాన కార్యదర్శి కెవి శివయ్య, జిల్లా సబ్ కమిటీ సభ్యులు మగ్బుల్ బాష, వీరేశ్వర్‌రెడ్డి, జాకీర్ ఉశేన్, మల్లేశ్వర్, నూరుల్లా, ఆదినారాయణ, వెంకటరామిరెడ్డి, శ్రీనివాసులు, సుబ్బారెడ్డి తదిరతులు పాల్గొన్నారు. ఇందుకు స్పందించిన ఎమ్మెల్యే బుడ్డా రాజశేఖర్‌రెడ్డి అన్ని విషయాలను మానవనరుల మంత్రి నారా లోకేష్ దృష్టికి తీసుకెళ్లి వివరిస్తామన్నారు.



# ఘనంగా శ్రీ కృష్ణ జయంతి వేడుకలు

- సీతారామంజనేయ చారిటబుల్ ట్రస్ట్ ఆధ్వర్యంలో అన్నదానం..
- మండలంలోని ప్రైవేట్ పాఠశాలల్లో,శ్రీ కృష్ణుని ఆలయాల్లో శ్రీ కృష్ణ జయంతి వేడుకలు..
- శ్రీకృష్ణుడు,గోపికల వేషాధారణలో అలరించిన చిన్నారులు...

**వెల్దుర్తి,ఆగస్టు6,ప్రభాతవార్త :** వెల్దుర్తి మండలంలో శ్రీ కృష్ణ జయంతి వేడుకలను ఆయా గ్రామాల ప్రజలు,భక్తులు సోమవారం ఘనంగా నిర్వహించారు.వెల్దుర్తి పట్టణంలోని పసుల దేవాలయంలో గల శ్రీ రుక్మిణి కృష్ణ దేవాలయంలో శ్రీ కృష్ణ జయంతి వేడుకలు శ్రీ కృష్ణ జయంతోత్సవ కమిటీ ఆధ్వర్యంలో నిర్వహించారు.మండలంలోని ఆయా గ్రామాల్లో శ్రీ రుక్మిణి కృష్ణ పరమాత్ములకు పంచామృత అభిషేకం,గో పూజ చేశారు.స్వామి వారికి మహా మంగళహారతి వేదపండితుల మంత్రోచ్చరణలతో ఇచ్చారు. ఉంటుందన్నారు. వెల్దుర్తితో పాటు గ్రామాల్లోని గ్రామ పురవీధుల గుండా శ్రీ కృష్ణుని ఉత్సవ విగ్రహం,చిత్రపటంతో ఊరేగింపు కార్యక్రమంఉట్టి కార్యక్రమాలు నిర్వహించారు. అనంతరం భక్తులందరికి అన్నదాన కార్యక్రమం,తీర్థ ప్రసాదాల అందజేశారు.వెల్దుర్తి పట్టణాకి చెందిన రాచకొండ కుటుంబీకుల 4 నెలల చిన్నారి యోగ్జిత్‌ను తల్లితండ్రులు శ్రీ కృష్ణుని వేషాధారణ వేయడం అందరిని అలరించింది.ఆ చిన్నారి మురళిని చేతపట్టుకొని కాళ్ల వద్ద వెన్నను బిందెలో ఉంచడం కన్నులకు ఇంపుగా చూపరులను ఆకర్షించింది.వెల్దుర్తి పట్టణంలోని శ్రీ విద్యానికేతన్,శారద విదా్యనికేతన్,శర్మాస్ యుపి,సత్యసాయిఇంగ్లీష్ మీడియం హైస్కూల్, పద్మవిద్యవికాస్ పాఠశాలల్లో నిర్వాహకులు జి.రమణాచలం, హరినాథ్, జలప్రతాప్, కాత్యాయిని, రంగమణి మేడం,శిల్ప,దుర్గ,రమణయాదవ్,గఫూర్,బడేసాల ఆధ్వర్యంలో శ్రీకృష్ణ జయంతి వేడుకలను శ్రీకృష్ణుడు,గోపికల వేషాధారణలతో ఉన్న విద్యార్థులతో కలిసి నిర్వహించారు.ఉట్టి కార్యక్రమాలు చేశారు.



**- సీతారామంజనేయ చారిటబుల్ ట్రస్ట్ ఆధ్వర్యంలో అన్నదానం..**

శ్రీ కృష్ణ జయంతిని పురస్కరించుకొని మండలంలోని గుంటుపల్లి గ్రామ సమీపంలో సీతారామంజనేయ చారిటబుల్ ట్రస్ట్ ఆధ్వర్యంలో భక్తులకు అన్నదానం ఏర్పాటు చేశారు.ముందుగా శ్రీ కృష్ణుని చిత్రపటానికి పూలమాలలు వేసి ప్రత్యేక పూజలు చేశారు.అనంతరం జయంతి వేడుకలు జరిపించారు.ఈ కార్యక్రమంలో ట్రస్ట్ నిర్వాహకులు వసంతి చౌదరి,గ్రామపెద్దలు ఈదుల వెంకటరాముడు,దామ నారాయణ,దామ జగన్,దామ వేణుచౌదరి,రాజశేఖర్ తదితరులు పాల్గొన్నారు.



# మిడుతూరులో శ్రీకృష్ణాష్టమి వేడుకలు

**మిడుతూరు, ఆగస్టు26, ప్రభాతవార్త;** మండలకేంద్రమైన మిడుతూరులో శ్రీకృష్ణ జయంతి సందర్భంగా కృష్ణాష్టమి వేడుకలను ఘనంగా నిర్వహించారు. స్థానిక శ్రీకృష్ణ దేవాలయంలో మండల టీడీపీ కన్వీనర్ కాతా రమేష్‌రెడ్డి, టీడీపీ నాయకులు కాతా రామచంద్రారెడ్డి, జక్కుల వెంకటరమణలు ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఈ సందర్భంగా స్వామివారికి ప్రత్యేక అలంకారం చేసి, పూజలు చేశారు. ఈ కార్యక్రమంలో జక్కుల రవి, మాజీ ఎంపీటీసీ కొండా నారాయణ, లక్ష్మినారాయణ, పుల్లయ్య తదితరులు పాల్గొన్నారు.



# ప్రగతి హైస్కూలులో శ్రీకృష్ణాష్టమి వేడుకలు



**ఆత్మకూరు,ఆగష్టు26,ప్రభాతవార్త:** శ్రీకృష్ణుని జీవితం ఎంతో ఆదర్శనీయమైనదని ప్రగతి హైస్కూలు కరస్పాండెంట్ రాఘవకృష్ణ, ప్రధానోపాధ్యాయురాలు శంకుతల అన్నారు. సోమవారం పట్టణంలోని ప్రగతి హైస్కూలు నందు శ్రీకృష్ణాష్టమి వేడుకలను ఘనంగా నిర్వహించడం జరిగింది. అనంతరం ఏర్పాటు చేసిన సమావేశంలో మాట్లాడుతూ శ్రీకృష్ణుని జీవితం సర్వమానవాలికి ఒక నిజమైన ఉదహారణ అని అన్నారు. ఆయనకు గతము భవిష్యత్తును తెలుసుకోగల సర్వశక్తి ఉందని అన్నారు. ఆయన ఎప్పుడు వర్తమానంలోనే జీవించాడని తెలిపారు. జీవితంలో ప్రతి వ్యక్తి తన కర్తవ్యాన్ని నిర్వహిస్తూ ఫలితాన్ని వదలకూడదని శ్రీకృష్ణుడు చెప్పిన మాటను ఆచరణలో పెడితే మనమందరం సుఖంగా జీవించవచ్చని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో విద్యార్థినీ, విద్యార్థులు ప్రదర్శించిన కోలాటం, నృత్య ప్రదర్శనలు ఎంతో ఆకట్టుకున్నాయి. ఈ కార్యక్రమంలో ఉపాధ్యాయులు రామారావు, శ్రీధర్, రామసుబ్బయ్య, రజిత, శిరీష, మేరి, సాయి, శ్రీలక్ష్మి, అర్చన, శ్యామలమ్మ, మణి, తదితరులు పాల్గొన్నారు.

# ఘనంగా శ్రీకృష్ణాష్టిమి వేడుకలు

**కోవెలకుంట్ల, అగస్టు 26,ప్రభాతవార్త**

పట్టణంలోని జిసిఆర్ సూర్యనారాయణరెడ్డి ఇంటి వద్ద ఏర్పాటు చేసిన అష్టిమి వేడుకలు ఘనంగా ప్రారంభఅయ్యాయి. జగద్గురువు త్రైతసిద్దాంత అదికర్త శ్రీ అచార్య ప్రబోధానంద యోగీశ్వరుల దివ్య అశిస్సులతో ప్రబోద సేవాసమితలి ఇందూ జ్ఞాన వేదిక కోవెలకుంట్ల అద్యక్షులు డాక్టరు జనార్దన్ ,రామాసుబ్బారెడ్డి మాదవ్‌ల నేతృత్వంలో వేడుకలు ఘనంగా ప్రారంభ అయ్యాయి. ఈ వేడుకులను పట్టణ ఉపసర్పంచే సూర్య నారాయణరెడ్డి ప్రారంబించారు. ఈ వేడుకలు ఈనెల 31వ తేది వరకు నిర్వహించనున్నారు అనునిత్యము పూజలు చేస్తు ఏడు రోజుల పాటు భగవానునికి పూజలు చేయనున్నారు.ఈకార్యక్రమంలో వెంకటరమణ, సుబ్బారావు, సుదాకరు, చౌడయ్య, వెంకటసుబ్బయ్య, మౌలాలి, రాజశేఖరు, రామసుబ్బయ్య, లీలావతి, సుగుణ,సుశీల,లక్ష్మి, అదిలక్ష్మి, సులోచన సుబ్బమ్మమ,లక్ష్మికాంతమ్మ పాల్గొన్నారు.



# వ్యవసాయరంగ పరిరక్షణకు ఐక్య ఉద్యమాలు

**మిడుతూరు, ఆగస్టు26, ప్రభాతవార ;** పాలకుల విధానాలతో వ్యవసాయ రంగం సంక్షోభంలోకి కూరుకుపోతుందని, ఈ రంగ పరిరక్షణకు ఐక్య ఉద్యమాలు చేపట్టాలని వ్యవసాయ కార్మిక సంఘం జిల్లా సహాయ కార్యదర్శి పి.పకీరిసాహెబ్, సీఐటీయూ పట్టణ కార్యదర్శి టి.గోపాలకృష్ణ తెలిపారు. వ్యవసాయ కార్మిక సంఘం రాష్ట్రస్థాయి సమావేశాలు ఈనెల 29, 30వ తేదీల్లో ఒంగోలులో జరగనున్న నేపథ్యంలో సన్నాహక సమావేశం మండలంలోని చౌట్కూరు గ్రామంలో సోమవారం జరిగింది. ఈ సమావేశానికి వ్యవసాయ కార్మిక సంఘం మండల కార్యదర్శి టి.ఓబులేష్ అధ్యఓతన జరిగింది. ఈ సందర్భంగా వ్యవసాయ కార్మిక సంఘం జిల్లా సహాయ కార్యదర్శి పి.పకీరిసాహెబ్, సీఐటీయూ పట్టణ కార్యదర్శి టి.గోపాలకృష్ణ మాట్లాడుతూ దేశంలో 65 శాతం పైగా ప్రజలు వ్యవసాయ రంగంపై ఆధారపడి జీవిస్తున్నారని, ఆ రంగానికి పాలకులు బడ్జెట్‌లో తగిన ప్రాధాన్యత ఇవ్వక సంక్షోభంలోకి కూరుకుపోతుందన్నారు. వ్యవసాయరంగ పరిరక్షణ కోసం సమైక్య ఉద్యమాలు సాగించాల్సిన అవసరం ఉందని, ఒంగోలులో జరిగే వ్యవసాయ కార్మిక సంఘం రాష్ట్రస్థాయి విస్తృత సమావేశాల్లో ఇందుకోసం ఒక ప్రణాళిక రూపొందించబోతున్నామన్నారు. ఈ కార్యక్రమంలో వ్యవసాయ కార్మిక సంఘం నాయకులు వెంకటేశ్వర్లు, వడ్డే మద్దిలేటి, పెద్దస్వాములు, జి.సామేలు, రాజు తదితరులు పాల్గొన్నారు.



# పావన నరసింహస్వామికి ప్రత్యేక పూజలు

**బనగానపల్లె, ఆగస్టు26, ప్రభాతవార్త:** బనగానపల్లె పట్టణ శివార్లలోని రవ్వలకొండ పై వెలసిన శ్రీశ్రీశ్రీ చెంచులక్ష్మి సమేత పావన లక్ష్మినరసింహస్వామి ఆలయం నందు శ్రీకృష్ణాష్టమి ఘనంగా నిర్వహించినట్లు దేవస్థాన వ్యవస్థాపక అధ్యక్షులు, ట్రస్ట్ అధ్యక్షులు, నిర్మాణ కర్త, ధర్మకర్త, విశ్వహిందూ పరిచారకులు మరియు ప్రధాన అర్చకులు బాలిశెట్టి పావన నరసింహమూర్తి తెలిపారు. సోమవారం శ్రీకృష్ణుడికి అభిషేకం, తులసి దళాలతో అర్చనలు మరియు ప్రత్యేక పూజలు నిర్వహించినట్లు ఆయన తెలిపారు. అలాగే పుట్టుశిలకు, నాగులకు స్వయంభు శివలింగానికి నవనరసింహులు నవగ్రహాలకు ప్రత్యేక పూజలు నిర్వహించినట్లు ఆయన తెలియజేశారు. ఈనెల 11వ తేదిన నవ నరసింహ నవగ్రహాలను ప్రతిష్ఠించినట్లు ఆయన తెలిపారు. వచ్చేనెల 8వ తేదిన స్వాతి జరుగునని ఆయన తెలిపారు. ఈ దేవస్థానం నందు నవ నరసింహులు, నవగ్రహాలు, శివలింగం, కృష్ణుడి విగ్రహాలను ప్రతిష్ఠించడం జరిగిందని తెలిపారు. ఈ కార్యక్రమంలో మోహన్‌రెడ్డి, జి.స్వాతి, సుబ్బనరసమ్మ, దేవాలయం వారసురాలు శ్వేత, దేవాలయం సెక్రటరీ రమణమ్మలు పాల్గొన్నారు.



# అంగరంగ వైభవంగా శ్రీకృష్ణా జన్మాష్టమి

**ఆలూరు రూరల్, ఆగస్టు26, ప్రభాతవార్త:** మండలంలో సోమవారం కృష్ణాష్టమి పండుగను భక్తులు ఘనంగా నిర్వహించుకున్నారు. శ్రీకృష్ణ భగవానుడు ఆలూరు పట్టణ ప్రజలకు, ఇతర కుటుంబీకులకు ఆనందంతో, ఆరోగ్యంతో ఆశీర్వదించాలని మనసరా కోరుకుంటున్నాను. గీతా సారాంశం చెప్పిన శ్రీకృష్ణ పరమాత్ముడిని సమరసించుకోవడం అంటే మన కర్తవ్యాన్ని మనం గుర్తు చేసుకుని ముందుకు సాగడమే ఏ యుగంలోనైనా స్ఫూర్తినిచ్చే శ్రీకృష్ణ తత్వాన్ని సరిగ్గా అర్థం చేసుకుంటే ప్రతి అంశంలో మనం విజయం సాధించవచ్చు. కృష్ణాష్టమి సందర్భంగా ఆ నేలమేఘాల ముని సదా ఉండాలని భక్తులు కోరుకుంటున్నారు.



# డీఎస్పీ వెంకట్రామయ్యను సన్మానించిన వైకుంఠం జ్యోతిప్రసాద్ దంపతులు

**ఆలూరు రూరల్, ఆగస్టు26, ప్రభాతవార్త:** పత్తికొండ డీఎస్పీగా ఇటీవలే బాధ్యతలు చేపట్టిన వెంకట్రామయ్యను టీడీపీ రాష్ట్ర కార్యనిర్వాహక కార్యదర్శి వైకుంఠం ప్రసాద్ జ్యోతి దంపతులు తమ అనుచరులతో కలిసి గజమాలతో సన్మానం చేశారు. ఆలూరు, పత్తికొండలో సీఐగా పనిచేసి ఇక్కడే డీఎస్పీగా బాధ్యతలు చేపట్టడం ఆనందంగా ఉందని డీఎస్పీ అన్నారు. అలాగే మొలగవెల్లికి చెందిన టీడీపీ నాయకులు రాష్ట్ర బీసీ సెల్ కార్యదర్శి రామనాధ్ యాదవ్, మండల కన్వీనర్ అశోక్ యాదవ్, టీడీపీ నాయకులు అంజయ్య డీఎస్పీని శాలువతో సత్కరించారు. అనంతరం వారు మాట్లాడుతూ పత్తికొండ డివిజన్‌లో అసాంఘిక కార్యకలాపాలకు తావులేకుండా చర్యలు తీసుకోవాలని, చట్టవ్యతిరేక పనులకు పాల్పడకుండా, కక్షలకు పాల్పడకుండా చర్యలు తీసుకోవాలని వారు డీఎస్పీని కోరారు. ఈ కార్యక్రమంలో టీడీపీ నాయకులు నాగరాజు, తోక వెంకటేష్, భీమప్ప తదితరులు పాల్గొన్నారు.



# ఆదోని సమాజ సేవాకర్తకు ఎన్టీఆర్ జాతీయ అవార్డు

**ఆదోనిలీగల్, ఆగస్టు26, ప్రభాతవార్త;** ఆదోని పట్టణానికి చెందిన ఆర్యవైశ్య అఫీషియల్స్ అండ్ ప్రొఫెషనల్స్ అసోసియేషన్ (అవోపా) మరియు ప్రపంచ ఆర్యవైశ్య మహాసభ (వామ్) అధ్యక్షులు వంకదారు శ్రీనాథ్‌గుప్తాకు విజయవాడకు చెందిన ప్రముఖ మదర్ సర్వీస్ సొసైటీ వారు ఎన్టీఆర్ జాతీయ అవార్డు ప్రదానం చేశారు. సోమవారం విజయవాడలో జరిగిన అవార్డు ప్రధానోత్సవ సభకు ఆంధ్రప్రరదేశ్, తెలంగాణ, కర్ణాటక, తమిళనాడు, ఒరిస్సా లాంటి 5 రాష్ట్రాల నుంచి నిస్వార్థ స్వచ్ఛంద సేవా కార్యక్రమాలు చేస్తున్న 24 మందికి ఎన్టీఆర్ జాతీయ అవార్డును ప్రదానం చేసి సత్కరించారు. 24 మందిలో ఆదోని పట్టణానికి చెందిన సేవాకర్తకు అవార్డు దక్కింది. నిర్వాహకులు మల్లాదిప్రసాద్‌రావు, పోలీసు, ప్రభుత్వ అధికారులు, ఎంతోమది విచ్చేసిన సభలో ఈ అవార్డులు ప్రదానం చేశారని శ్రీనాథ్‌గుప్తా తెలిపారు. గత ఒక సంవత్సర కాలంలోనే దాదాపు 28 మంది కంటి, పంటి, వాస్కులర్, ఫర్టిలెటీ, గుండె, కిడ్నీ, ఆక్యుప్రెషర్, జనరల్, చెక్ లాంటి ఉచిత మెడికల్ క్యాంపులు అవోపా, వామ్, లయన్స్ క్లబ్ సంస్థల ద్వారా నిర్వహించి ఎన్నో వేల మందికి వివిధ ఆస్పత్రులు, ఆరోగ్యశ్రీ సహకారంతో దాతల సహాయ సౌజన్యంతో కంటి, వాస్కులర్ మొదలగు ఆపరేషన్లు ఉచితంగా చేయించామన్నారు. ప్రజా ఉపయోగకరమైన చలివేంద్రం లాంటివి ఎన్నో నిర్వహించినందుకు అవార్డు దక్కిందని, అందుకు చాలా సంతోషంగా ఉందని శ్రీనాథ్‌గుప్త తెలిపారు.



# వైభవంగా శ్రీకృష్ణ జన్మాష్టమి వేడుకలు

**ఆళ్లగడ్డ, ఆగష్టు 26, ప్రభాతవార్త:** రుద్రవరం మండల పరిధిలోని హరినగరం గ్రామ సమీపంలోని ఇస్కాన్ అహోబిల మందిరంలో సోమవారం అంతర్జాతీయ కృష్ణ చైతన్య సంఘం ఆధ్వర్యంలో శ్రీకృష్ణ జన్మాష్టమి వేడుకలు అంగరంగ వైభవంగ నిర్వహించారు. శ్రీకృష్ణా జన్మాష్టమిని పురస్కరించుకొని ఇస్కాన్ అహోబిలం ఇంచార్జీ చంద్రకేశవ దాస్ ఆధ్వర్యంలో శ్రీకృష్ణుని మందిరంలో శ్రీకృష్ణ భగవానుడికి నూతన వస్త్రాలను ధరించి స్వామివారిని అలంకరించి ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఉదయం హారతి భజన కార్యక్రమంతో పూజా కార్యక్రమాలు ప్రారంభమయ్యాయి. ఇస్కాన్ భక్తులతో పాటు సమీప గ్రామాల నుండి తరలి వచ్చిన భక్తులు పలుపూజా కార్యక్రమాల్లో పాల్గొన్నారు. సాయంత్రం గ్రూపుల వారిగా యువకులకు ఉట్టి కొట్టె పోటీలు నిర్వహించగా ఈపోటీల్లో రుద్రవరం మండలంలోని టి లింగందిన్నె, చిత్రేణిపల్లి, ముకుందాపురం, ఆళ్లగడ్డ మండలంలోని అహోబిలం గ్రామాల నుండి నాలుగు గ్రూపులుగా యువకులు పాల్గొని ఉట్టి కొట్టి గెలిచారు. ఈపోటీల్లో గెలుపొందిన యువకులకు బహుమతులు ప్రధానం చేశారు. రాత్రి 11 గంటలకు శ్రీకృష్ణ అవతారంలో ప్రత్యేక బానసంచా ప్రదర్శన కార్యక్రమాన్ని నిర్వహించామని ఇస్కాన్ అహోబిలం ఇంచార్జీ చంద్రకేశవదాస్ తెలిపారు. రాధ గోవింద్‌లకు మహాశంఖాభిషేక కార్యక్రమం నిర్వహించామని శ్రీకృష్ణ జన్మాష్టమి వేడుకల్లో పాల్గొన్న భక్తులు కన్నుల విందుగా తిలకించాలని పూజా కార్యక్రమాల్లో పాల్గొనేందుకు వచ్చిన భక్తాదులకు అన్నదాన కార్యక్రమం నిర్వహించామని ఆయన తెలిపారు. అత్యంత అంగరంగ వైభవంగా నిర్వహించిన ఈకార్యక్రమానికి సహరించిన పలువురు ప్రజా ప్రతినిధులకు, పోలీస్ శాఖకు పలువురు పెద్దలకు ఇస్కాన్ భక్తులకు శ్రీకృష్ణ భక్తులకు ఆయన కృతజ్ఞతలు తెలిపారు.



# మదర్‌థెరిసా అశయ సాదనలో రవ్వంతాసేవ

**నంద్యాల,హస్పటల్,అగస్టు 26 ప్రభాతవార్త :** బారత రత్న మదర్ థెరిస్సా చేసిన సేవలో రవ్వంతా సేవ చేయాలనే తలంపుతో మొక్కలు నాటామని క్రిష్టయన్ ప్రిమియన్ లీగ్ సభ్యులు రవికుమారు, క్రిష్టయన్ మైనార్టి రాష్ఫంట కార్యదర్శి డాక్టరు మనోజ్‌కుమారు, వై.అబ్రహం ప్రేమ్‌కుమారు, కల్యాణ్ చర్చిల్,చార్లెస్ ఫెలిక్‌కిరణ్ మైకెల్ అన్నారు. బారత రత్న మదర్‌థెరిస్సా జన్మదినమును పురస్కరించుకుని సెయింట లూక్స్ అందుల పాఠశాల నందు మొక్కలు నాటారు. ఈ సందర్బముగా వారు మాట్లాడుతూ మదర్‌థెరిస్సా సేవలో కాసంత పాలుపంచుకునెందకు అమె జన్మదినము రోజున మొక్కలు నాటామన్నారు.



# కొత్త సచివాలయంలోనే విధులు నిర్వహించాలి

**హోలహర్వి, ఆగస్టు26, ప్రభాతవార్త;** గూళ్యం గ్రామంలో కొత్తగా నిర్మించిన గూళ్యం-1 సచివాలయంలోనే ఉద్యోగులు విధులు నిర్వహించేలా అధికారులు చర్యలు తీసుకోవాలని వైఎస్సార్సీపీ నాయకులు వీరేశప్ప, కుమార్, యల్లప్పలు అధికారులను కోరారు. సోమవారం వారు గూళ్యంలో విలేకరులతో మాట్లాడారు. గత వైఎస్సార్సీపీ ప్రభుత్వం రూ.40 లక్షలతో సచివాలయం నిర్మించిందని వారు తెలిపారు. ఎన్నికల సమయంలో వైఎస్సార్సీపీ ఇన్‌చార్జి విరూపాక్షి సచివాలయాన్ని ప్రారంభించారని వారు చెప్పారు. అయితే సచివాలయం ప్రారంభించారు కానీ అందులో సచివాలయ ఉద్యోగులు విధులు నిర్వహించడం లేదన్నారు. లక్షలాది రూపాయలు ఖర్చు చేసి సచివాలయం భవనం నిర్మిస్తే అందులో సచివాలయ ఉద్యోగులు విధులు నిర్వహించకపోవడం ఎంతవరకు సమంజసమని వారు ప్రశ్నించారు. ఇరుకు గదిలో సచివాలయ ఉన్నత పాత గ్రామ పంచాయతీ భవనంలో విధులు నిర్వహిస్తున్నారని వారు తెలిపారు. ఇప్పటికైనా అధికారులు స్పందించి ప్రజల ఇబ్బందులను దృష్టిలో ఉంచుకొని కొత్తగా నిర్మించిన సచివాలయంలో ఉద్యోగులు విధులు నిర్వహించేలా చర్యలు తీసుకోవాలని వారు కోరారు.



# వర్షం కోసం పూజలు

**కొలిమిగుండ్ల, ఆగస్టు26, ప్రభాతవార్త:** కొలిమిగుండ్ల మండల పరిధిలోని చింతలాయిపల్లె గ్రామంలో సోమవారం శివాలయంలో గ్రామ పెద్దల ఆధ్వర్యంలో వర్షం కోసం ప్రత్యేక పూజలు నిర్వహించారు. శ్రీ భ్రమరాంబిక మల్లికార్జున స్వామికి సహస్ర కుంభ జలాభిషేకం, అర్చనలు, అభిషేకాలు, పూజలను అర్చకులు ప్రదీప్ శర్మ నిర్వహించారు. అనంతరం గ్రామోత్సవం గ్రామ ప్రజల ఆధ్వర్యంలో వైభవంగా నిర్వహించారు.



# ఘనంగా శ్రీకృష్ణాష్టమి వేడుకలు

**కొలిమిగుండ్ల, ఆగస్టు26, ప్రభాతవార్త:** కొలిమిగుండ్ల మండల కేంద్రంలో శ్రీ కృష్ణ జన్మష్టామి వేడుకలు కొలిమిగుండ్లలో రెండు చోట్ల, బెలుం గ్రామంలో మరియు అంకిరెడ్డిపల్లె గ్రామాల్లో శ్రీకృష్ణ మందిరాల్లో కృష్ణాష్టమి వేడుకలు సోమవారం ఘనంగా నిర్వహించారు. శ్రీకృష్ణుడి జన్మదినం సందర్భంగా శ్రీకృష్ణుడికి విశేష అభిషేకాలు, పూజలు, అర్చనలు నిర్వహించి భక్తులకు ప్రసాద వితరణ చేపట్టారు. అనంతరం అన్నదాన కార్యక్రమం ప్రతి చోట నిర్వహించారు. అనంతరం అందంగా అలంకరించిన పల్లకిలో శ్రీకృష్ణుడి ఉత్సవమూర్తిని ప్రతిష్ఠించి గ్రామ పురవీధుల గుండా గ్రామోత్సవం నిర్వహించారు. కొలిమిగుండ్ల మండల కేంద్రంలో యాదవ సంఘం సభ్యుల ఆధ్వర్యంలో భక్తులు పెద్దఎత్తున పూజలు చేసి పూజా కార్యక్రమంలో పాల్గొన్నారు. ఈ కార్యక్రమంలో యాదవ సంఘం నాయకులు మరియు యాదవులు, కొలిమిగుండ్ల టీడీపీ మండల అధ్యక్షులు మూలే రామేశ్వరరెడ్డి, టీడీపీ ప్రచార కార్యదర్శి శివరామిరెడ్డి, అందె రాము, సూర్యనారాయణరెడ్డి, చంద్రశేఖర్, జయరాముడు తదితర నాయకులు, యాదవులు అధిక సంఖ్యలో పాల్గొన్నారు.



# ద్విచక్ర వాహనదారులు ట్రాఫిక్ నియమాలు పాటించాలి

- రోడ్లపై ఎక్కడపడితే అక్కడ బైకులు ఆపితే కేసులు నమోదు చేస్తాం: ఎస్ఐ సి.సి.నాగార్జునరెడ్డి

**గడివేముల, ఆగస్టు26, ప్రభాతవార్త;** ద్విచక్ర వాహనదారులు బైకులను రోడ్లపై ఎక్కడపడితే అక్కడ నిలిపి ట్రాఫిక్‌కు అంతరాయం కలిగిస్తే చట్టపరమైన చర్యలు తీసుకుంటామని గడివేముల ఎస్ఐ సి.సి. నాగార్జునరెడ్డి వాహనాదారులను హెచ్చరించారు. ఈ మేరకు సోమవారం మండల కేంద్రమైన గడివేములలో వ్యాపార సముదాయాల ముందు ట్రాఫిక్‌కు అంతరాయం కలిగేవిధంగా వాహనదారులు ఎక్కడపడితే అక్కడ రోడ్డుకు అడ్డంగా వాహనాలను నిలపడం వల్ల ట్రాఫిక్ సమస్య తలెత్తుతుందన్నారు. వాహనదారులు పార్కింగ్ ట్రాఫిక్‌కు అంతరాయం కలగకుండా వాహనాలను పార్కింగ్ చేసుకోవాలన్నారు. ప్రతిఒక్కరూ ట్రాఫిక్ నియమాలు పాటించాలన్నారు. గడివేముల పాత బస్టాండు సమీపంలో రోడ్డుపై అడ్డంగా ఉంచిన వాహనాలకు జరిమానా విధించినట్లు చెప్పారు. ఎస్ఐ వెంట ఏఎస్ఐ వెంకటేశ్వర్లు, కానిస్టేబుల్ సురేంద్ర ఉన్నారు.



# సారా విక్రేత అరెస్ట్

**బనగానపల్లె, ఆగస్టు26, ప్రభాతవార్త:** నందివర్గం పోలీస్ స్టేషన్ పరిధిలోని రామకృష్ణాపురం గ్రామంలో సారా విక్రయిస్తున్న వ్యక్తిని అరెస్ట్ చేసినట్లు నందివర్గం ఎస్ఐ బి.టి.వెంకటసుబ్బయ్య సోమవారం తెలిపారు. ఎస్ఐ తెలిపిన వివరాల మేరకు గ్రామానికి చెందిన మద్దిలేటి అనే వ్యక్తి నాటుసారా విక్రయిస్తున్నాడన్న సమాచారం మేరకు దాడి అతని వద్ద నుండి 20 లీటర్ల నాటుసారాను స్వాధీనం చేసుకుని అతన్ని అరెస్ట్‌చేసి కేసు నమోదు చేయడం జరిగిందని ఎస్ఐ తెలిపారు.

# గోకుల కృష్ణ గోపాలకృష్ణ.... మాయలు చాలయ్యా...

- ఘనంగా చిన్నికృష్ణుని జన్మదిన వేడుకలు

**గడివేముల, ఆగస్టు26, ప్రభాతవార్త;** మండలకేంద్రమైన గడివేములలో సోమవారంనాడు శ్రీ రాజరాజేశ్వరి ఉన్నత పాఠశాల యాజమాన్యం ఆధ్వర్యంలో శ్రీకృష్ణాష్టమి వేడుకలు అంగరంగ వైభవంగా జరిగాయి. ఈ సందర్భంగా స్వామివారిని పల్లకిలో ఊరేగింపుగా గ్రామంలోని పురవీధులగుండా ఊరేగింపు చేశారు. భక్తిపాటలతో భజన గీతాలతో ఊరేగింపు చేశారు. ఈ సందర్భంగా స్వామివారికి భక్తులు కాయ, కర్పూరం సమర్పించి పూజలు చేశారు. భక్తులకు తీర్థ ప్రసాదాలు అందజేశారు. ఈ కార్యక్రమంలో పాఠశాల హెచ్ఎం ఎం.రామేశ్వరరావు, ఏఓ రాఘవేంద్రరావు, ఎం.కృష్ణకాంత్, ఉపాధ్యాయులు, భజన భక్తులు, విద్యార్థులు పాల్గొన్నారు. అలాగే మండలవ్యాప్తంగా అన్ని గ్రామాల్లో కృష్ణాష్టమి సందర్భంగా సోమవారంనాడు చిన్నపిల్లలు ఉన్న తల్లిదండ్రులు తమ పిల్లలకు కృష్ణుడు మరియు గోపికల వేషధారణ వేయించి కృష్ణాష్టమి వేడుకలను ఘనంగా జరుపుకున్నారు.

# తనిఖీ ఉన్నతాధికారులొస్తే .. దుఖాణాలు బంద్ .!

- గూడూరులో డీలర్ల మోసాలకు అడ్డేలేదు..!!
- నకిలీ విత్తనాల విక్రయాలకు మోస పోతున్న అన్నదాత

**గూడూరు,ఆగష్టు 26, ప్రభాతవార్త :** గూడూరు మండలంలో ఆయా గ్రామాలల్లో ఉన్న పెస్టిసైడ్స్,సీడ్స్,ఎరువుల డీలర్ల మోసాలకు అడ్డుఅదుపులేదనే చెప్పాలి. ప్రస్తుత ఖరీఫ్ సీజన్‌లో రైతులకు అవసరమయ్యే ఆయా పంటల సాగు చేసుకునే విత్తనాల విక్రయాలల్లో రైతులు భారీగా మోసపోయ్యారన్న విమర్శలు ఉన్నాయి. ఈ మోసాలపై స్థానిక వ్యవసాయ అధికారుల నుంచి ఎలాంటి చర్యలు లేక పోవడంతో ఇక్కడి డీలర్లు ఇష్టారాజ్యంగా మారారని ఆయా గ్రామాల రైతులు ఆరోపిస్తున్నారు. నాసి రకం విత్తనాల విక్రయాలే గాక పెస్టిసైడ్స్ దుఖాణాలల్లో పిసి సర్టిఫికెట్స్ లేని మందులను రైతులకు విక్రయిస్తూ ఇక్కడి డీలర్లు జేబులు నింపుకుంటున్నారని రైతులు వాపోతున్నారు. గూడూరు మండలంలో ఉన్న అన్ని గ్రామాలల్లో ప్రజలంతా వ్యవసాయంపైనే జీవనం సాగిస్తున్నారు. అందుకే గూడూరులో ఎక్కడా లేని విధంగా ఇక్కడ ఎరువులు,పెస్టిసైడ్స్,సీడ్స్ ధుఖాణాలు వెలిసాయి. ఇది ఇలా ఉండగా ఇక్కడ ఉన్న డీలర్ల దుఖాణాలపై నామ మాత్రంగా కూడా స్థానిక వ్యవసాయ అధికారులు పర్యవేక్షణలు చేయడం లేదు. అందుకే గూడూరులో ఉన్న డీలర్ల మోసాలకు అడ్డుఅదుపు లేదనే చెప్పాలి. ఇలాంటి వాటిపై ఇటీవల ఇక్కడి రైతులు గూడూరులో అక్రమాలకు పాల్పడుతున్న డీలర్ల బాగోతాలపై జిల్లా వ్యవసాయ ఉన్నతాధికారుల దృష్టికి తీసుకుపోయ్యారు. దీంతో రైతుల ఫిర్యాదుతో ఇటీవల గూడూరులో ఉన్న డీలర్ల దుఖాణాలను తనిఖీ చేసేందుకు సిద్దం అయ్యారు. అయితే ఈ సమాచారం తెలుసుకున్న స్థానిక ఎరువుల డీలర్లు వెంటనే దుఖాణాలన్నీ మూసి వేసుకున్నారు. ఇలా ఉన్నతాధికారుల సమాచారాలు ఎరువుల డీలర్లకు ముందే తెలియజేయడానికి స్థానిక వ్యవసాయ అధికారుల సహాయ సహకారాలు అందించడం ద్వారా గూడూరులో ఉన్న ఎరువులు,పెస్టిసైడ్స్,సీడ్స్ డీలర్ల మోసాలు వెలుగులోకి రాకపోవడం గమనార్హం. దీంతో గూడూరు మండలంలోని ఆయా గ్రామాల రైతులంతా డీలర్ల మాయాజాలంకు తరుచూ రైతులు మోస పోవడం సహజంగా మారింది.



# గణపతి విగ్రహం కోసం తాడుపట్టుకుని విరాళాలసేకరణలో చిన్నారులు

: రోడ్లపై వెళ్లడానికి సతమతమైపోతున్న వాహన, ద్విచక్ర వాహనదారులు

: అడ్డంగా చిన్నారులు పెట్టిన తాడుతగిలి ద్విచక్ర వాహనదారులకు గాయాలు

: రోడ్లపై ఇబ్బంది పెడిచే చర్యలు తప్పవనీ హెచ్చరిస్తున్న పోలీసులు



**పగిడ్యాల, ఆగస్టు 26, ప్రభాతవార్త** వినాయక చవితిని పురస్కరించుకుని పట్టణాలలో విగ్రహాలను ఏర్పాటు చేసుకుని భక్తిశ్రద్దలతో ప్రత్యేక పూజలు నిర్వహించి వారం,11 ప్రత్యేకపూజలు నిర్వహించిన అనంతరం సమీపంలో ఉన్న నదులలోగానీ, చెరువులలో నిమగ్నం చేస్తుండటం ఆనవాయితీగా కొనసాగేది. అయితే రానురాను మారుమూలగ్రామాలలో కూడాను వీదివీదిన కులమతాలకు అతీతంగా వినాయకుడి విగ్రహాలు పోటీపడుతూ ఏర్పాటు చేయడం గమనార్హం. పగిడ్యాల మండలం లోని వివిధగ్రామాలలో పోలీసు యంత్రాంగం వినాయకుడి విగ్రహాలను ఏర్పాటు చేసే కమిటీలతో అంగాహన కార్యక్రమాలు చేపట్టి ఏమి జరిగినా కమిటీవారిదే బాధ్యత సున్నితంగా చెప్పిపంపుతున్నారు. వినాయకుడి విగ్రహంవద్ద పోలీసు సిబ్బంది పర్యవేక్షణ చేస్తున్నారు. అయినప్పటికీ వినాయకుడి విగ్రహాలను వాహనాలలో తరలిస్తూ నిమజ్జనం చేయడానికి వెళ్తున్న సమయంలో గత సంవత్సరం మండలంలోని బీరవోలులో ఘర్షణలు చోటుచేసుకున్నాయి. శాంత్రియుతంగా వినాయకచవితి నిర్వహించేందుకు పోలీసులు ముందు జాగ్రత్తగా చర్యలు చేపడుతున్నారు. వినాయ చవితి పండుగకు ముందుగా వినాయకుడి విగ్రహాలను ఏర్పాటు చేసుకునేందుకు వారివారి వీదులలో విరాళాలు చేకరించి విగ్రహాలను ఏర్పాటు చేసుకునేందుకు ప్రయత్నాలు చేసుకుంటున్నారు. మండలంలోని నెహ్రూనగర్, ముచ్చుమర్రి, ఆంజనేయనగర్, బీరవోలు, సంకిరేణిపల్లె, పగిడ్యాల, లక్ష్మాపురం, ప్రాతకోట, గణపురం మొదలగు గ్రామాలలో చిన్నపిల్లలు సహితం రోడ్లపై తాడుపట్టుకుని విరాళాలు సేకరణలో నిమగ్నమైపోయారు. తమ పనుల నిమిత్తం సుధూర ప్రాంతాలకు ద్విచక్రవాహనాలపై వెళ్లేవారిని రోడ్లపై తాడుపట్టుకిని అడ్డగించి విరాళం ఇవ్వమనీ అడగటం స్పీడుగా నడుపుతున్న ద్విచక్రవాహనదారులు సడన్‌బ్రేక్‌వేయడంతో కిందపడి స్వల్పగాయాలకు గురవుతున్నారు. రోడ్లపై ద్విచక్రవాహనదారులు వెళ్లేందుకు రోడ్డుమలుపుల వద్ద ఇరుకు సందులలో తాడుపట్టుకుని యువకులు అడ్డుకోవడంతో సతమతమైపోతున్నారు. గత సంవత్సరం బీరవోలు గ్రామంలో వినాయకుడి విగ్రహాన్ని కెసి కెనాల్‌లో నిమజ్జనం చేసేందుకు ఊరేంపుకుగా ట్రాక్టర్‌లో దళిత కానీకి చెందినవారు తీసుకుని వెళ్తున్న సమయంలో కొందరు గిట్టనివారు ఒక వ్యక్తి మృతి చెందాడనీ చెప్పడంతో గ్రామంలో ఉద్రిక్తవాతావరణం నెలకొంది. ఈలాంటి తప్పుడు సమాచారం ఇవ్వడంతో పోలీసులు సంఘటనా స్థలానికి వచ్చి చూడగా ఏమి జరగలేదనీవినాయకుడి విగ్రహం ఊరేగింపులో నృత్యం చేస్తుండగా కిందపడి కాలికి దెబ్బతగిలిందనీ, మృతి చెందలేదనీ చెప్పడంతో సుధూరప్రాంతాలలో ఉన్న వారి కుటుంబసభ్యులు, పోలీసులు ఒక్కసారిగా ఊపిరిపీల్చుకున్నారు. తప్పుడు సమాచారం ఇచ్చిన వ్యక్తి ఇంటిదగ్గరకు అడగేందుకు వెళ్లగా కనపడకుండా ఉడాయించారు. పోలీసులు నిమజ్జనం అయిన తరువాత స్టేషన్‌కు వచ్చి కలువమనీ చెప్పివెళ్లారు. తప్పుడు సమాచారం ఇవ్వవద్దని ఈలాంటి సమాచారం ఇస్తే చర్యలు తీసుకుంటామనీ పోలీసులు హెచ్చరించడం జరిగింది. కావున రోడ్లపై వెళ్లె ద్విచక్రవాహనాలు, పోలీసులుగానీ మరెవరైనా వెళ్తున్న నేపథ్యంలో రోడ్డుకు అడ్డంగా తాడుపట్టుకుని ఇబ్బందిపెడుతున్న వారిని పోలీసులు మందలిస్తున్నారు. ఎవరైనా కిందపడి గాయాలకు గురైతే చర్యలు తప్పవనీ హెచ్చరిస్తున్నారు. అయితే రోడ్డుపై తాడుపట్టుకుని ద్విచక్రవాహనదారులను ఇబ్బందిపెడుతున్న వారిపై తగిన చర్యలు తీసుకోవాలనీ ఆయాగ్రామాలకు చెందిన వాహన దారులు, ద్విచక్రవాహనందారులు పోలీసులను కోరుతున్నారు.

## నందనపల్లె గ్రామంలో ఘనంగా శ్రీ కృష్ణాష్టమి వేడుకలు



**కర్నూల్ రూరల్, ఆగస్టు26, ప్రభాతవార్త:** కర్నూల్ మండలంలోని నందనపల్లె గ్రామ సమీపాన కర్నూలు -గుంటూరు ప్రధాన రహదారి ప్రక్కన రుక్మిణి, సత్యభామ ఇరువురితో కలసి వేణుగోపాల స్వామి వెలిసి ఉన్నారు. సోమవారం రోజున కృష్ణాష్టమి సందర్భంగా స్వామికి పంచామృత అభిషేకం చేసిన తర్వాత, విశేష పూజలు స్వామి భక్తుల చేత అందుకున్నారు. నందనపల్లె గ్రామ భక్తులు మాట్లాడుతూ ఈ స్వామి సంతాన వేణుగోపాల స్వామిగా పిలవబడుతున్నాడని కారణం ఏమంటే సంతానం కాని దంపతులకు ఈ స్వామిని ఆరాధిస్తే తప్పక సంతానం కలుగుతుందని వారు తెలిపారు. అదేవిధంగా భక్తులు మాట్లాడుతూ స్వామి మూలవిరాట్ దక్షిణ భారతదేశంలో ఎక్కడ ఇటువంటి మూలవిరాటు లేదని అన్నారు స్వామివారి మూలవిరాట్ ప్రత్యేకత ఏమిటంటే రుక్మిణి సత్యభామ సమ్మెతుడై వేణుగోపాల స్వామి ఆవుల మధ్యలో పిల్లనగ్రోవితో నిలిచి ఉండగా స్వామి మూల విరాట్ చుట్టూ దశావతారాల రూపాలను ఈ మూల విరాట్ పై ఎంతో అందంగా తీర్చిదిద్దారని. అదేవిధంగా స్వామివారి మూలవిరాట్ ఒకే ఏకశిలా మీద శిల్పి మలిచారని వారు తెలిపారు. గతంలో ఇక్కడ వివాహాలు అధిక సంఖ్యలో జరిగేవని వారు ఈ సందర్భంగా తెలిపారు.

## మదర్‌మోడల్ స్కూల్‌లో ఘనంగా కృష్ణాష్టమి వేడుకలు

- నృత్యప్రదర్శనలతో అలరించిన విద్యార్థులు





**అవుకు, ఆగస్టు 26, ప్రభాతవార్తః** అవుకు పట్టణంలోని మదర్‌మోడల్ ఇంగ్లీషు మీడియం హైస్కూల్ నందు సోమవారం ఘనంగా శ్రీకృష్ణాష్టమి వేడుకలు నిర్వహించారు. ఈసందర్భంగా స్కూల్ కరస్పాండెంట్ ముచ్చలపూరి శ్రీనివాసులు మాట్లాడుతూ మహా విష్ణు అవతారాల్లో శ్రీకృష్ణ అవతారం విశిష్టమైందని మానవ జన్మనలో స్వార్థం, ఈర్ష్య, అసూయ విడనాడి మానవుడు ఎలా జీవించాలో శ్రీకృష్ణుడు తన లీలల ద్వారా జ్ఞానోపదేశం చేశాడని తెలిపారు. శ్రీకృష్ణ అష్టమి నాడు కృష్ణున్ని అరాధిస్తే సకల పాపాలు పోతాయని మోక్షం ప్రాప్తిస్తుందని ఆయన తెలిపారు. శ్రీకృష్ణుడు ప్రకృతి ఒడిలో లీనమై గోవులకు పూజార్హత కల్పించారని తల్లిలాంటి పల్లెల విలువలను తెలిపారని ఆయన అన్నారు. అనంతరం విద్యార్థులు నృత్యప్రదర్శనతో అందరిని అలరించారు. చివరగా విద్యార్థులు, ఉపాధ్యాయులు, ఉపాధ్యాయునిలు ఉట్టి కొట్టి సంబరాలు ముగించారు. ఈకార్యక్రమంలో స్కూల్ డైరెక్టరు రామసుబ్బమ్మ, ప్రిన్సిపాల్ కృష్ణవేణి, హెచ్‌ఎం మురళీమోహన్, ఉపాధ్యాయులు మద్దిలేటి, విజయ్, కొండన్న, మధు, దస్తగిరి, విజయ్‌కాంత్, కంబగిరి, గోవర్ధన్, ఓబులేసు మరియు విద్యార్థులు, విద్యార్థుల తల్లిదండ్రులు పెద్ద ఎత్తున పాల్గొన్నారు.

## చల్లాకు ఘన నివాళ్లు



**అవుకు, ఆగస్టు 26, ప్రభాతవార్తః** అవుకు పట్టణంలోని చల్లా ఫాంహౌస్‌లోని చల్లా ఘాట్ వద్ద దివంగత నేత కృషిపండింట్ అవార్డు గ్రహీత, మాజీ ఎమ్మెల్సీ చల్లా రామకృష్ణారెడ్డి 76వ జయంతి సందర్భంగా చల్లా కుటుంబ సభ్యులు ఘన నివాళ్లు అర్పించారు. ఈసందర్భంగా వైసీపీ ముఖ్య నాయకులు చల్లా విఘ్నేశ్వర్‌రెడ్డి మాట్లాడుతూ చల్లా అంటే పేరుకాదని ఆది ఒక బ్రాండ్ అని చల్లా రామకృష్ణారెడ్డి మాట, ఉనికి ఎప్పటికి మా గుండెల్లో పదిలమై ఉంటుందని ఆయన తెలిపారు. ఈకార్యక్రమంలో అవుకు ఎంపీపీ చల్లా రాజశేఖర్‌రెడ్డి, అవుకు ఉప సర్పంచ్ చల్లా రఘునాధరెడ్డి, చల్లా విజయభాస్కర్‌రెడ్డి, పోతిరెడ్డి శ్రీనివాసరెడ్డి, చల్లా కుటుంబ సభ్యులు, కార్యకర్తలు, ప్రజలు పాల్గొన్నారు.

## కొలువుదీరిన మౌలాలి స్వామి పీర్లు



**కొత్తపల్లి, ఆగస్టు 26, ప్రభాతవార్తః** మండల కేంద్రంలో సోమవారం మౌలాలి స్వామి పీర్లు కొలువుదీరాయి. భక్తులు భక్తితో మౌలాలి స్వామి పీర్లకు ప్రత్యేక ప్రార్థనలు చేశారు. ఈనెల 29వ తేది మౌలాలి స్వామి పెద్ద సరిగెత్తు, 30వ తేది శుక్రవారం చిన్న సరిగెత్తు జరగనున్నట్లు గ్రామ పెద్దలు తెలిపారు. ఈసరిగెత్తు కోసం మండల కేంద్రంలో వెలసిన శ్రీపార్వతీ సమేత శ్రీతాండవ మల్లేశ్వరస్వామి ఆలయ పూర్వపు అర్చకుల ఉమా మహేశ్వర శర్మ మొక్కుబడిగా మౌలాలి స్వామి సరిగెత్తు రెండు రోజులకు అయ్యేఖర్చు రూ.40 వేలు మొక్కుబడి చెల్లించారు. భక్తులు మౌలాలి స్వామి సరిగెత్తును విజయవంతం చేయాలని కోరారు.

## పాత పెన్షన్ (ఓపిఎస్) విధానాన్ని అమలు చేయాలి

-ఎస్టీయు జిల్లా అధ్యక్షులు గోకారి

**కర్నూలు విద్య, ఆగస్టు 26, ప్రభాతవార్తః** కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు సిపిఎస్ స్థానంలో అమలు చేస్తామంటూన్న జిపిఎస్, యుపిఎస్‌లను వెంటనే రద్దుచేసి ఓపిఎస్ విధానాన్ని అమలు చేయాలని కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలను జిల్లా అధ్యక్షులు ఎస్ గోకారి డిమాండ్ చేశారు. స్థానిక సలాం ఖాన్ ఎస్టీయు భవన్ నందు గోవింద్ నాయక్ అధ్యక్షతన ముఖ్య నాయకుల సమావేశం జరిగింది. ఈసమావేశంలో జిల్లా అధ్యక్షులు ఎస్ గోకారి మాట్లాడుతూ రాష్ట్రంలో ఉన్న ఉద్యోగులు, ఉపాధ్యాయులు, సిపిఎస్ స్థానంలో కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు అమలుస్తామంటున్న జిపిఎస్,యుపిఎస్‌లకు సమ్మత్తం కాదని తెలిపారు. వీటిలో ప్రతి ఉద్యోగి బెసిక్ పే మరియు డిఏ పై 10 శాతం ప్రతినెల చందగా చెల్లించాలని, పిఆర్సీ వర్తింపు లేదని, అదనపు పెన్షన్ హెల్త్‌కార్డులపై స్పష్టత లేదన్నారు. ఎటువంటి కాంట్రిబ్యూషన్ లేనటువంటి గ్రాట్యుటీ, పెన్షన్, పిఆర్సీ, అదనపు పెన్షన్, కుటుంబ పెన్షన్, కరువు ఉపశమనం, హెల్త్‌కార్డులు, కారుణ్య నియామకం తదితర సౌకర్యాలున్నటువంటి పాత పెన్షన్ విధానాన్ని కొనసాగించాలని డిమాండ్ చేశారు. ఈకార్యక్రమంలో సురేష్, దేవదాసు, హనుమంతు, శివనాగిరెడ్డి, ఉపాధ్యాయులు తదితరులు పాల్గొన్నారు.

## కష్టపడిన నాయకులను గుర్తించుండి

- రాఘవేంద్రరెడ్డికి జనసేన నాయకులు వరుణ్ విన్నపం



**మాధవరం(మంత్రాలయం),ఆగస్టు 26,ప్రభాతవార్త:** గత ఎన్నికల్లో కూటమి అభ్యర్థులకు తమశక్తి వంచన లేకుండా కష్టపడిన జనసేన నాయకులను గుర్తించాలని జనసేన నాయకులు చల్లావరుణ్ టిడిపి ఇంఛార్జ్ రాఘవేంద్రరెడ్డిని కోరారు.సోమవారం మాధవరంలోని రాఘవేంద్రరెడ్డి నివాసంలో జనసేన నియోజకవర్గ నాయకులతో పాటు మర్యాదపూర్వకంగా కలిశారు.ముందుగా రాఘవేంద్రరెడ్డిని దుశ్శాలువా,పూలమాలతో ఘనంగా సత్కరించారు.ఈ సందర్భంగారాఘవేంద్రరెడ్డి మాట్లాడుతూ రాష్ట్ర అభివృద్ది కూటమి ప్రభుత్వంతోనే సాధ్యమవుతుందన్నారు.చల్లావరుణ్ మాట్లాడుతూ గ్రామస్థాయినుండి మండలస్థాయివరకు జనసేన నాయకులు అన్ని కార్యక్రమాల్లో ముందున్నారన్నారు.నియోజకవర్గంలో 1200 క్రియాశీల సభ్యత్వాలు చేశారన్నారు.త్వరలోనే మంత్రాలయం జనసేన నాయకులకు మంచిరోజులు వస్తాయన్నారు.ఎవరుకూడా అధైర్యపడాల్సిన అవసరం లేదన్నారు.ఈ కార్యక్రమంలో మండల నాయకులు యేసేపు, రామాంజినేయులు, అనుమేష్,రాజు,సత్య,మధు, రామాంజి,ఉసేని, మునిస్వామి, ఖాదర్,సుభాన్,అంజి,గోపాల్,మల్లి,సుధ,విజయ్,వీరేష్,లక్ష్మణ్ణ,కళ్యాణ్‌బాబు,ఖాజా, నరసింహ, రాజేష్,కుమార్ తదితరులు పాల్గొన్నారు.

## 28న బజరంగ్ లాల్ బాష్టూ విశ్వహిందూ పరిషత్ కేంద్రీయ మహామంత్రి రాక



**కర్నూలు విద్య, ఆగస్టు 26, ప్రభాతవార్తః** విశ్వహిందూ పరిషత్ స్థాపన దివస్ సందర్భంగా షష్టిపూర్తి ముగింపు ఉత్సవాలు దేశవ్యాప్తంగా నిర్వహించుకుంటుంది. ఈశుభతరుణంలో విశ్వహిందూ పరిషత్, దక్షిణాంధ్రప్రదేశ్ కేంద్రమైన కర్నూలులో నాగిరెడ్డి రెవిన్యూ కాలనీలోని భరతమాత ఆలయ ప్రాంగణంలో విశ్వహిందూ పరిషత్ కార్యాలయం పై అంతస్తును మాజీ రాజ్యసభ సభ్యులు టీజీ వెంకటేష్ దాతృత్వంతో తండ్రిగారైన గోపాల్‌శెట్టి సమావేశ భవనంను నిర్మించారు. దీనిని ప్రారంభించడానికి విశ్వహిందూ పరిషత్ కేంద్రీయ ప్రధాన కార్యదర్శి మాన్యశ్రీ బజరంగ్ లాల్ బాష్టూ ఈనెల 28న బుధవారం సాయంత్రం 4 గంటలకు విచ్చేస్తున్నారు. అదేరోజు ఐదు గంటలకు మీడియాసమావేశం, 6 గంటలకు శ్రీగోపాల్‌శెట్టి సమావేశ భవనాన్ని మాజీ రాజ్యసభ సభ్యులు టీజీ వెంకటేష్‌తో కలిసి ప్రారంభిస్తారు. అనంతరం భరతమాత మందిర ప్రాంగణంలో సభ కార్యక్రమం ఉంటుందని టీజీ భరత్ రాష్ట్ర మంత్రి వర్యులు చేతులమీదుగా విశ్వహిందూ పరిషత్ 60 సంవత్సరాల విశేష సంచిక విడుదల చేస్తారు. ఈకార్యక్రమానికి విశిష్ట అతిథులుగా ఎంపీ బైరెడ్డి శబరి, కర్నూలు పార్లమెంటు సభ్యులు బస్తిపాటి నాగరాజు, పాణ్యం ఎమ్మెల్యే గౌరుచరితారెడ్డి, కర్నూలు మేయర్ బి వై రామయ్య, నగర ప్రథమ పౌరులుగా జి రాఘవరెడ్డి, జి పుల్లారెడ్డి ట్రస్ట్ చైర్మన్, టి రామారావు భగవాన్ శ్రీ బాలసాయిబాబా ట్రస్ట్, గుమ్మళ్ళ సత్యం తదితరులు విచ్చేసిస్తున్నారని కర్నూలు నగరంలోని హిందూ బంధువులు, కుల సంఘాల దార్మిక సంస్థల ప్రతినిధులు అశేష సంఖ్యలో పాల్గొనాలని ఆత్మీయ స్వాగతాన్ని విశ్వహిందూ పరిషత్ దక్షిణాంధ్రప్రదేశ్ రాష్ట్ర అధ్యక్ష కార్యదర్శులు నందిరెడ్డి సాయిరెడ్డి, కాకర్ల రాముడులు ప్రకటనలో తెలిపారు.

## తనిఖీలు,డ్రంక్ డ్రైవ్ చేసిన పోలీసులు



**నందికొట్కూరు,ఆగస్టు 26,ప్రభాతవార్త:** జిల్లా ఉన్నతాధికారుల అదేశాల మేరకు సోమవారం ఎస్సై సురేష్‌బాబు పట్టణంలో వాహనాల తనిఖీలు, డ్రంక్ అండ్ డ్రైవ్ నిర్వహించారు. కర్నూలు రోడ్డులోని బైరెడ్డినగర్ వద్ద ఎస్సై వాహనాలను తనిఖీలు చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతు నిభందనలకు విరుద్దంగా ఎలాంటి ఆధారాలు లేకుండా వాహనాలు డ్రైవింగ్ చేస్తే కేసులు నమోదు చేస్తామని అలాగే డ్రంక్ అండ్ డ్రైవ్‌లో పట్టుబడితే చర్యలు తప్పవని, ఎవరైన ఆసాంఘిక కార్యకలాపాలకు పాల్పడిన కేసులు పెట్టడం జరుగుతందని ఆయన హెచ్చరించారు.

## శ్రీ సుబ్రహ్మణ్య స్వామివారికి విశేష అభిషేకం

**శ్రీశైలంప్రాజెక్టు,ఆగస్టు26,ప్రభాతవార్త**



శ్రీగిరిక్షేత్రంలో లోక కల్యాణం కొసం కృత్తికా నక్షత్రాన్ని పురస్కరించుకోని దేవస్థానం సోమవారంనాడు ఉదయం ఆలయప్రాంగణంలోని శ్రీసుబ్రహ్మణ్యస్వామి (కుమారస్వామి) వారికి విశేషపూజలను నిర్వహించడం జరిగింది.ప్రతి మంగళవారం మరియు కృత్తికానక్షత్రం,షష్టి తిధి రోజులలో శ్రీ సుబ్రహ్మణ్యస్వామివారికి ఈ విశేష అభిషేకం మరియు పూజాదికాలు దేవస్థానంసేవగా (సర్కారిసేవగా) నిర్వహించబడింది.కాగా కుమారస్వామి వారికి పూజలు జరపడం వలన లోక కల్యాణమే కాకుండా ప్రతి ఒక్కరికి ఉద్యోగ,వ్యాపార,వ్యవహారాలలో అటుపోట్లు తొలగిపోయి ఆయా పనులు సక్రమంగా జరుగుతాయి.ఈ అబిషేకానికి ముందుగా దేశం శాంతిసౌభాగ్యలతో విలసిల్లాలని,ప్రకృతివైపరిత్యాలు సంభవించకుండా సకాలంలో తగినంత వర్షాలు కురిసి,పంటలు బాగా పండాలని,జనులకు ఆయారారోగ్యాలు,అన్ని సామాజిక వర్గాలు ప్రజలు సుఖశాంతులతో ఉండాలంటూ అర్చకస్వాములు సంకల్పాన్ని పఠించారు.తరువాత కార్యక్రమం నిర్విఘ్నంగా జరిగేందుకు మహగణపతిపూజ జరిపి అనంతరం శ్రీసుబ్రహ్మణ్యస్వామివారికి అభిషేకం,సుబ్రహ్మణ్యఅష్టోత్తరము చేసిన అనంతరం సుబ్రహ్మణ్యస్తోత్రము పారాయణలు చేసారు.అదే విధంగా స్వామివారికి అభిషేకంతో పంచామృతాలతోనూ,వివిధ పళ్ల రసాలతోచేసే అభిషేకంతో ఎంతో ఫలితం ఉంటుందని ఆగమాలు చెబుతున్నాయి.

## పత్తికొండలో ఘనంగా శ్రీకృష్ణ జన్మాష్టమి వేడుకలు



**పత్తికొండ,ఆగస్టు 26,ప్రభాతవార్త:** పట్టణంలోని పెద్దమ్మ గుడి దగ్గర శ్రీకృష్ణ జన్మాష్టమి వేడుకలు సోమవారం యాదవ సంఘం ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహించారు. ఉదయం నుండే స్వామివారికి ప్రత్యేక పూజలు చేశారు. చిన్న పిల్లలు కృష్ణుని వేషధారణ, గోపిక వేషధారణలతో చేసిన ఉట్టికొట్టే కోలాటం, సాంస్కృతిక కార్యక్రమాలు పలువురిని ఆకట్టుకున్నారు. ఈ కార్యక్రమంలో మాజీ ఎం.పి.పి.నాగరత్నమ్మ, నరేష్, కుమార్‌యాదవ్, కృష్ణయాదవ్, ఈరన్న యాదవ్, ఉరుకుందయాదవ్, మధుయాదవ్ తదితరులు పాల్గొన్నారు.

## ఘనంగా శ్రీకృష్ణ జన్మాష్టమి వేడుకలు



**నందికొట్కూరు,ఆగస్టు 26,ప్రభాతవార్త:** పట్టణంలోని కోట వీధిలో ఆంజనేయస్వామి దేవాలయంలో ఉన్న శ్రీ కృష్ణ ఆలయంలో యాదవ సంఘం ఆధ్వర్యంలో కృష్ణాష్టమి వేడుకలను ఘనంగా నిర్వహించారు. సోమవారం ఉదయం అధిక సంఖ్యలో భక్తులు పాల్గొని స్వామిరికి అభిషేకాలు, ప్రత్యేక పూజలు చేశారు. కోలాటాలు, సాంస్కృతిక కార్యక్రమాలు ఉట్టికొట్టే ఆట పలువురిని ఆకట్టుకున్నాయి, అనంతరం యాదవ కమిటీ ఆధ్వర్యంలో మధ్యాహ్న భోజనం ఏర్పాటు చేశారు. అలాగే కాలెజి రోడ్డులో ప్రభోధ సేవా సమితి ఇందూ జ్ఞాన వేదిక ఆధ్వర్యంలో మూడు రోజులు జరిగే శ్రీకృష్ణ జన్మాష్టమి వేడుకలు ప్రారంభమయ్యాయి. ఈ నెలల 28 వరకు ప్రత్యేక పూజలు,ప్రవచనాలు, భగవద్గీత పఠనం, సాంస్కృతి కార్యక్రమాలు, 28న స్వామివారి ఊరేగింపు నిర్వహిస్తున్నట్లుగా నిర్వాహకులు తెలిపారు.

## శ్రీగిరిలో శాస్త్రోక్తంగా గోపూజ



**శ్రీశైలంప్రాజెక్టు,ఆగస్టు26,ప్రభాతవార్త :** శ్రీగిరి క్షేత్రంలో కృష్ణాష్టమి పర్వదినాన్ని పురస్కరించుకోని దేవస్థానం సోమవారంనాడు ఉదయం ఆలయ ప్రాంగణంలోని శ్రీగోకులంలో గోపూజను నిర్వహించడం జరిగింది.ఈ గోపూజ కార్యక్రమంలో ఆలయ కార్యనిర్వహణాధికారి డి.పెద్దిరాజు దంపతులు,అర్చకులు వేదపండితులు తదితరులు పాల్గొన్నారు. కృష్ణాష్టమి పర్వదినాన్ని పురస్కరించుకోని నిత్యసేవతో పాటు విశేషంగా గోపూజ జరిపించబడింది.శాస్త్రోక్తంగా జరుపబడిన ఈ గోపూజలో ముందుగా ఆలయ ప్రాంగణంలోని శ్రీ గోకులంలో గోవులకు,గోవత్సాలకు(ఆవుదూడలకు)పూజాదికాలు జరిపించబడ్డాయి. ఈ విశేష కార్యక్రమంలో ముందుగా లోక కల్యాణాన్ని కాంక్షిస్తూ అర్చకస్వాములు, వేదపండితులు పూజసంకల్పాన్ని పఠించారు.ఈ సంకల్పంలో సకాలంలో తగినంత వర్షాలు కురిసి,పంటలు బాగా పండాలని, అతివృష్టి,అనావృష్టి నివారించబడాలని,పాడిపంటలతో దేశం,రాష్ట్రం సుబిక్షంగా ఉండాలని, అగ్నిప్రమాదాలు,వాహన ప్రమాదాలు,మొదలైనవి నిరోధించబడాలని,అందరికి శ్రేయస్సు కలగాలని చెప్పబడింది.ఆ తరువాత పూజాదికాలు నిర్విఘ్నంగా జరిగేందుకుగాను ముందుగా మహగణపతిపూజ జరిపించబడింది.

## మార్కెట్‌యార్డు మాజీ చైర్మన్ చింతల సుబ్బరాయుడు మృతి



**నంద్యాల,ఆగస్టు 26,ప్రభాతవార్త:** తెలుగుదేశం పార్టీ సీనియర్ నాయకులు మార్కెట్‌యార్డు మాజీ చైర్మన్ నంద్యాల బలిజ సామాజిక వర్గం పెద్దలు చింతల సుబ్బరాయుడు ఆదివారం రాత్రి మృతి చెందారు. ఇటీవలే జరిగిన సార్వత్రిక ఎన్నికల్లో తెలుగుదేశం పార్టీ విజయానికి విశేషంగా కృషిచేశారు. ఆయన మృతి బలిజ సామాజిక వర్గానికి, టిడిపికి తీరనిలోటని నాయకులు తెలిపారు. సుబ్బరాయుడు మృతి ఇషయం తెలిసిన వెంటనే రాష్ట్ర మంత్రి ఎన్.ఎం.డి.ఫరూక్, న్యాయవాది తాతిరెడ్డి తులసిరెడ్డి, మృతదేహాన్ని సందర్శించి ఘనంగా నివాళీలు అర్పించి కుటుంబసభ్యులను పరామర్శించారు. టిడిపి రాష్ట్ర కార్యదర్శి వెదుర్ల రామచంద్రరావు, వర్దంశెట్టి రాజారాం, డాక్టర్.గుర్రాల రవికృష్ణ, ఏ.వి.ఆర్.ప్రసాద్, ఎం.పి.రమణయ్య తదితరులు ఘనంగా నివాళీలు అర్పించారు.

## ఘనంగా శ్రీకృష్ణ భగవానుడి ఊరేగింపు కార్యక్రమం



**కర్నూలు విద్య, ఆగస్టు 26, ప్రభాతవార్తః** త్రైత సిద్దాంత ప్రబోధ సేవాసమితి ఇందూ జ్ఞానవేదిక రేమదూరు కల్లూరు ఉత్సవ కమిటీ ఆధ్వర్యంలో రేమదూరు గ్రామంలోని పాత పంచాయితీ అఫీసు దగ్గర శ్రీకృష్ణుడిని కొలువుతీర్చి పూజించి, అన్నప్రసాదం నిర్వహించి, ఊరేగింపు కార్యక్రమం ఘనంగా నిర్వహించడం జరిగింది.

**శ్రీకృష్ణ జన్మాష్టమి లోని అష్టమి తిథి యొక్క జన్మ రహస్యంః** మోక్షం నుండి అనగా పూర్ణత్వం నుండి వచ్చి పుట్టినట్లు గుర్తుగా పౌర్ణమి నుండి చంద్రుడు తగ్గుతూపోయిన అష్టమి రోజు అనగా కృష్ణ పక్షంలో గల 15 రోజుల మధ్యలో నున్న అష్టమి రోజు శ్రీకృష్ణుడు జన్మించడం జరిగింది. శ్రీకృష్ణుడు చెప్పిన జ్ఞానం ను అచరించిన వాడు మోక్షం వైపు పోగలడు. లేదంటే అజ్ఞానిగా ఉండి అమావాస్య చీకటి అయి పోతాడు. అంటే జన్మలోకి వెళతాడు అని అర్థం. అందుకే శ్రీకృష్ణుడు పౌర్ణమి-అమావాస్యలకు మధ్యలో ఉన్న అష్టమినే ఎంచుకొని జగద్గురువుగా పుట్టడం జరిగింది. కార్యక్రమంలో రెమదూరు ఉత్సవ కల్లూరు కమిటీ అధ్యక్షులు ఓబులేసు, పురుశోత్తమ్, అనిల్, గంగాధర్, శేషయ్య, ఈశ్వరయ్య, సుధాకర్, శివ, చైతన్య, హర్షవర్ధన్‌రెడ్డి, ఓబులేసు, రెమదురు గ్రామ సభ్యులు మద్దిలేటి, నాగిరెడ్డి, రామానాయుడు తదితరులు పాల్గొన్నారు.

## వైభవంగా కృష్ణాష్టమి వేడుకలు



**కొత్తపల్లి, ఆగస్టు 26, ప్రభాతవార్తః** మండల కేంద్రంలోని శ్రీరాధకృష్ణ ఆలయంలో సోమవారం రాధాకృష్ణ విగ్రహాలకు గ్రామ పెద్దల ఆధ్వర్యంలో కళ్యాణ మహోత్సవం ఆలయ అర్చకుల మంత్రోచ్చరణల మధ్య అంగరంగ వైభవంగా నిర్వహించారు. ఈసందర్భంగా ఉదయం నుంచే ఆలయంలో అభిషేకాలు, హోమాలు, ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఈకళ్యాణానికి భక్తులు అధిక సంఖ్యలో పాల్గొని కాయ కర్పూరం సమర్పించి ఆ భక్తిని చాటుకున్నారు. అనంతరం గ్రామ యువ నాయకులు పెద్ద ఆధ్వర్యంలో ఉట్టి కొట్టే కార్యక్రమం నిర్వహించారు. ఈకార్యక్రమంలో భక్తులు అధిక సంఖ్యలో పాల్గొన్నారు.

## భక్తుల రద్దికి అనుగుణంగా పోలిసుల విధులు

**శ్రీశైలంప్రాజెక్టు,ఆగస్టు26,ప్రభాతవార్త**

కృష్ణాష్టమి పర్వదినంను పురస్కరించుకోని భక్తుల రద్దికి అనుగుణంగా శ్రీశైలక్షేత్రంలో ఒకటవ పట్టణ సర్కిల్ ఇన్స్‌పెక్టర్ ప్రసాదరావు తమ సిబ్బందికి క్షేత్రపరిదిలో విధులను కేటాయించడం జరిగిందని తెలిపారు.ఈక్రమంలోనే భక్తులకు ఎటువంటి ట్రాపిక్ అంతరాయం కలుగకుండా విధును నిర్వర్తించాలని సిబ్బందికి సూచనలు ఇవ్వడం జరిగిందన్నారు.భక్తులకు అసౌకర్యాలు కలుగకుండా పోలిస్‌లు విధులను నిర్వర్తించడం జరుగుతుందని అన్నారు.



# అక్రమాల తొలగింపుపై హైడ్రామా..!

**- ఆ నాలుగు ఇళ్లు చేసిన పాపమేమిటి?**
**- నేడు అక్రమాల తొలగింపు యదావిదిగా కొనసాగుతాయా?**





**నంద్యాల, ఆగస్టు 26,ప్రభాతవార్తప్రతినిధి**
నంద్యాల పట్టణ ంలో అక్రమాలు తొలగింపి ఎప్పుడో స్వర్గీయ భూమా నాగిరెడ్డి శాసన సభ్యులుగా ఉన్న సమయంలో తొలగించారు.తిరిగి ఇప్పుడు ప్రారంబించారు కాని తొలగింపులో హైడ్రామానా లేక అన్ని తొలగిస్తారా? నేడు అంటే మంగళవారము అక్రమాలు తొలగింపు యదావిదిగా జరుగుతుందా లేక అ నాలుగు ఇళ్లకే పరిమితము చేస్తారా అనే అనుమానము టీచర్స కాలనీ ప్రజలను పట్టిపీడిస్తుంది. నంద్యాల మున్సి పల అదికారుల ఒక అడుగు ముందుకు వేసి అక్రమాల తొలగింపున ఉ నోటీసులు జారీ చేశారు. రెండవ అడుగు ముందుకు వేసి అక్రమాల తొలగింపు కార్యక్రమానికి శ్రీకారము చుట్టారు. దీనికి మున్సిపాల్టిలో ఉండే ప్రజలు ఎంతో సంతోషించారు. అయితే రెండుఅడుగు ముందుకు వేసి కేవలము నాల్గు ఇళ్ల ముంగిట ఉన్న వాటిని మాత్రమే తొలగించడముతో చాలా అనుమానాలు రేకెత్తిస్తున్నాయి. తొలగింపు హైడ్రామానా లేక మిగతాఇ వాటిని కూడా తొలగిస్తారా అని అంటున్నారు. శనివారము సాయంత్రము 5గంటల సమయంలో జేసి తీసుకుని వచ్చి నాల్గు ఇళ్ల ముంగిట ఉన్న అక్రమాలను తొలగించారు. దీనితో సమయంలో మించి పోయిందని 7గంటలకు వెల్లి పోయారు.అయితే అదివారము, సోమవారము సెలవులు కావున పనులు అపివేశారు అయితే నేడు మంగళవారము కబట్టి తిరిగి అ క్రమాలు తొలగింపు చేస్తారా లేక అ నాలుగు ఇళ్లకే పరిమితము చేస్తారా? అలా చేస్తే అ నాల్గు ఇల్లు చేసిన పాపము ఏమిటినే వాదనలు వినిపిస్తున్నాయి. అ వార్డులో ఉండే ఒక నాయకుడు దగ్గరుండి వాటిని తొలగించారని తెలుస్తోంది.అయితే ఇక్కడ నోటీసులు ఇచ్చింది ఒకరికి కూల్చింది మరొకరివి. నోటీసులు ఇవ్వని వారి బండల పరుపులను తొలగించి ఔరా అనిపించుకుని వెళ్లారు.ప్రదానంగా ఇంటి ముందు 10అడుగుల మినీ పార్కుని టచ్ కూడా చేయని సిబ్బంది. తొలగింపు సమయంలో ఇంటి యజమానులకు అదికారికి వాగ్వివాదము జరిగింది. ఈసమంలో ఇంటి యజమానిపై అదికారి అగ్రహాము వ్యక్తం చేసినట్టు తెలుస్తోందిముందు 10అడుగుటపార్కు, 10అడుగు ర్యాంప్‌ను తొలగించి మిగతావాటిని తొలగించాలని అన్నట్టు సమాచారము.అక్కడ కౌన్సిలరు అండగా నిలబడి వాటిని తొలగించారని తెలుస్తోంది. ఇదంతా అ కౌన్సిలరు నేతృత్వంలో సాగినట్టు తెలియవచ్చింది.అ నాల్గు ఇల్ల మద య ఉన్న వాటినే తొలగించి మిగతావాటిని ఎందుకు వదిలి వేవారనే విమర్శలు వినిపిస్తున్నాయి.విమర్శలను స్వీకరిస్తారా, లేక నేడు మిగతా వాటిని తొలగించి విమర్శలకుచెక్ పెట్టు తారా?చూద్దాం

# శ్రీకృష్ణతత్వాన్ని ప్రపంచవ్యాప్తంగా ప్రచారం చేయడం అభినందనీయం..

**- రాజ్యసభ మాజీ సభ్యులు టీజీ వెంకటేష్**

**కర్నూలు విద్య, ఆగస్టు 26, ప్రభాతవార్తః**
శ్రీకృష్ణతత్వాన్ని ప్రపంచవ్యాప్తంగా అంతర్జాతీయ కృష్ణచైతన్య సంఘం (ఇస్కాన్ సంస్థ) ప్రచారం చేయడం అభినందనీయమని రాజ్యసభ మాజీ సభ్యులు టీజీ వెంకటేష్ అన్నారు. కర్నూలు నగరంలోని ఇస్కాన్ టెంపుల్ నందు శ్రీకృష్ణాష్టమి వేడుకల్లో ఆయన ముఖ్య అతిథిగా పాల్గొన్నారు. ఈసందర్భంగా శ్రీకృష్ణాష్టమి వేడుకలను పురస్కరించుకొని ఇస్కాన్ టెంపుల్‌లో జగన్నాథ బలదేవ, సుభద్ర మాయిలకు టీజీ ప్రత్యేక పూజా కార్యక్రమాలను నిర్వహించారు. ఇస్కాన్ సంస్థ ప్రతినిధులు టీజీ వెంకటేష్‌ను సన్మానించి జ్ఞాపికను అందజేశారు. ఈసందర్భంగా రాజ్యసభ మాజీ సభ్యులు టీజీ వెంకటేష్ మాట్లాడుతూ కర్నూలు నగరంలో శ్రీకృష్ణ జన్మాష్టమి వేడుకలను ఇస్కాన్ సంస్థ ఘనంగా నిర్వహించడం అభినందనీయమన్నారు. మన సంస్కృతి సాంప్రదాయాల గొప్పతనాన్ని తెలియజేసేందుకు ఇలాంటి కార్యక్రమాలు దోహదం చేస్తాయన్నారు. ఈకార్యక్రమంలో ఇస్కాన్ సంస్థ ప్రతినిధులు, నగరానికి చెందిన పలువురు ప్రముఖులు పాల్గొన్నారు.



# శ్రీకృష్ణ జయంతి ఉత్సవాలు జయప్రదం



**కర్నూలు హాస్పిటల్, ఆగస్టు 26, ప్రభాతవార్తః**
కర్నూలులోని నంద్యాల చెక్‌పోస్ట్ నందు గల దేవి ఫంక్షన్‌హాల్ పక్కన నిర్మించిన రుక్మిణి సమేత శ్రీకృష్ణుని మందిరంలో శ్రీకృష్ణ జయంతి వేడుకలు రంగరంగ వైభవంగా నిర్వహించడం జరిగింది. ఈసందర్భంగా టిడిపి యాదవ సాధికార సమితి రాష్ట్ర అధ్యక్షులు వై నాగేశ్వరయాదవ్ మాట్లాడుతూ యాదవులకు రాజకీయ ప్రాధాన్యత కల్పించాలన్నారు. అనంతరం యాదవ నాయకులు తిమ్మయ్య యాదవ్, డా.బాల మద్దయ్య యాదవ్, లక్కీ టు నరసింహులు, అయ్యన్న యాదవ్, రాజు, రాము, రామరావు, సరస్వతీ, శైలజ తదితరులు మాట్లాడుతూ అన్ని రంగాల వారి అభివృద్ధికి ముఖ్యంగా రైతులకు వర్షాలు బాగపడి పంటలు బాగ పండుటకు యాదవులు విద్యాపరంగా, ఆర్థిక పరంగా అభివృద్ధి చెందాలని అశిస్తు శ్రీకృష్ణ భగవానున్ని ప్రార్థించారు. శ్రీకృష్ణునికి ఊయ్యల పాటలు, ఊరేగింపు, సమావేశం, ఉట్టి కార్యక్రమం మరియు అన్నప్రసాద వితరణ నారాయణ యాదవ్‌లచే నిర్వహించడం జరిగింది.

# నీళ్లు ఉండాల్సిన చెరువులో మనం ఉండాల్సి వచ్చింది

**- మాజీ ఎంపీ బుట్టా రేణుక**

**నందవరం, ఆగష్టు 26, ప్రభాతవార్తః**
నిండికుండాలా నీళ్లు ఉండాల్సిన చెరువులో మనం ఉండాల్సి వచ్చిందని కర్నూలు జిల్లా మాజీ ఎంపీ, ఎమ్మిగనూరు నియోజకవర్గ వైసీపీ ఇంచార్జీ బుట్టా రేణుక అన్నారు. సోమవారం నందవరం మండలంలో ఏర్పాటు చేసిన చిలకలడోన, పులచింత రిజర్వాయర్ లను, తుంగభద్రనది ఒడ్డున మోటార్లను సుమారు 500 మంది కార్యకర్తలతో కలిసి ఆమె పరిశీలించారు. ఈసందర ్భంగా ఆమె మాట్లాడుతూ గురురాఘవేంద్ర ఎత్తిపోతుల ప్రాజెక్టు నిర్మాణానికి సుమారు కొన్ని వందల ఎకరాల భూమిని సేకరించే రిజర్వాయర్‌ల నిర్మాణం చేపట్టింది అప్పటి ప్రభుత్వం.దీనిని చిలకలడోన, పులచింత స్టేజ్-1, స్టేజ్-2 ఎత్తిపోతల ప్రాజెక్టు అని దీని ద్వారా వేల ఎకరాలకు సాగునీటి అందించేవిధంగా ప్రాజెక్టు నిర్మాణాన్ని చేపట్టారు. అయితే దురదృష్టశాత్తు అంగట్లో అన్ని ఉన్నా అల్లుడి నోట్లో శని అన్న చందంగా తుంగభద్రనదిలో నీరు పుష్కలంగా ఉన్నా చెరువుల్లో మాత్రము చుక్క నీరు లేని దయనీయ పరిస్థితుల్లో ఉందనా న్నరు. రైతులకు ఈరిజర్వాయర్ల ద్వారా సాగునీరు అందుతాయి అనుకుంటే ఆది కూడ ఈవిద్యుత్ ట్రాన్స్‌ఫార్మర్లు దొంగతనం జరిగాయన్నారు. ఈదొంగతనం అనంతరం కూటమి ప్రభుత్వం పట్టించుకున్న పాపానపోలేదన్నారు. రైతులు వేసిన పంటలకు తక్షణమే నీరు అందించేవిధంగా విద్యుత్ ట్రాన్స్‌ఫార్మర్లను జిల్లా కలెక్టరు ఎత్తిపోతల పథకం ఎస్పీ స్పందించి నీరు అందించే విధంగా అన్ని చర్యలు చేపట్టాలన్నారు. ఇప్పటికైనా రైతులపై దయవుంచి అటు ప్రభుత్వం ఇటు అధికారులు విద్యుత్ ట్రాన్స్‌ఫార మర్లను ఏర్పాటు చేయాలని ఆమె విన్నవించుకున్నారు. ఈకార్యక్రమంలో వైఎస్సార్‌సీపీ జిల్లా ఉపాధ్యక్షులు కాసిరెడ్డి లక్ష్మీకాంత్‌రెడ్డి, మాజీ ఎల్ఎల్సి డైరెక్టరు నారాయణరెడ్డి, ముగతి గ్రామ సర్పంచ్ విరుపాక్షిరెడ్డి, చామలగుడూరు వెంకటేశ్వర్‌రెడ్డి, మాచాపురం వైఎస్సార్‌సీపీ నాయకులు కిష్టప్ప, కోటేశ్వర, గాలెన్న, సుధాకర్‌రెడ్డి, సత్యనారాయణరెడ్డి, చంద్రశేఖర్, గోపాల్, వరదరాజు, జోహరాపురం రాంమోహన్‌రెడ్డి, ప్రకాష్‌రెడ్డి, ఇబ్రహింపురం పురుశోత్తమ్‌రెడ్డి, శక్కెరప్ప, కొనకలదిన్నె నాగరాజు, జైపాల్‌రెడ్డి, కైరవాడి వెంకటేష్, చాంద్, నందవరం రమేష్ గౌడ్, ఎల్లా గౌడ్, మీసాల సంపత్‌గౌడ్, చాంద్, జైపాల్, మాల పంపయ్య, కనకవీడు పెద్ద వీరన్న, వెంకటరాముడు, రాయచోటి నరసింహారెడ్డి, హలహర్వి జయన్న, సావిత్రమ్మ, నాగలదిన్నె రాజా శరత్, వెంకటరాముడు తదితర వైఎస్సార్‌సీపీ నాయకులు పాల్గొన్నారు.



# మిట్నాల గ్రామంలో వైఎస్ఆర్ పేరుతోనే హెల్త్‌క్లీనిక్

**- సచివాలయం బోర్డు పక్కనే జగన్ ఫోటో**




**నంద్యాల టెక్కె, 26 ఆగష్టు, ప్రభాతవార్త:**
తెదేపా, జనసేన, భాజపాలు కలిసి ఏపీలో ప్రభుత్వం ఏర్పాటు చేసి 100రోజులైనప్పటికి గ్రామ సచివాలయం, హెల్త్‌క్లీనిక్ బోర్డులపై వైకాపా ప్రభుత్వం ఏర్పాటు చేసిన పేర్లతోనే కొనసాగుతున్నాయి. ఇందుకు నిదర్శనంగా నంద్యాల మండలం మిట్నాల గ్రామంలోని హెల్త్‌క్లీనిక్, గ్రామ సచివాలయం బోర్డులు ఇప్పటికి మాజీ ముఖ్యమంత్రులు వైఎస్.జగన్మోహన్‌రెడ్డి, వైఎస్.రాజశేఖర్‌రెడ్డి పేర్లు, ముఖచిత్రాలతోనే దర్శనమిస్తున్నాయి. గ్రామ సచివాలయం వద్ద వైఎస్.జగన్ బొమ్మతో కూడిన బోర్డు ఉండగా, ఏకంగా హెల్త్ క్లీనిక్ వైఎస్ఆర్ హెల్త్ క్లీనిక్ పేరుతోనే కొనసాగుతూ కింది భాగాన వైఎస్.జగన్ బొమ్మతో కూడిన బోర్డు దర్శనమిస్తోంది. రాష్ట్ర ప్రభుత్వం సచివాలయాల్లో ముఖ్యమంత్రి చంద్రబాబునాయుడు, ఉపముఖ్యమంత్రి పవన్ కళ్యాణ్ ఫోటోలను మాత్రమే ఉంచగలిగారు కాని సచివాలయం, హెల్త్‌క్లీనిక్ బోర్డులపై పేర్లు, ఫోటోలపై మాత్రం దృష్టి సారించలేదు. సచివాలయం, హెల్త్‌క్లీనిక్‌లో పనిచేసే అధికారులు ప్రతిరోజు విధులకు హాజరవుతున్నా ఈవిషయాన్ని గమనించకపోవడం విశేషం. పేర్లు, ఫోటోలపై ఉన్నతాధికారుల నుండి ఎలాంటి జీఓ గాని, ఆదేశాలు గాని రాలేదో ఏమో...?

# ప్రభాతవార్తకు స్పందించిన అధికారులు

**: ఆర్అండ్‌బి అధికారులు పిర్యాదుచేస్తే కేసు నమోదు చేస్తాం**
**: అక్రమంగా వేసిన బంకు తొలగింపు**



**ప్యాపిలి ఆగస్టు26 ప్రభాతవార్త:**



అధికారం మాదే..దౌర్జన్యంగా రోడ్డు తవ్వేసి కుళాయిలకు గుంతలు.. డివైడర్‌ను ద్వంసం చేసిన టిడిపి నాయకులు.. ప్రమాదాలు జరుగుతాయని గుంతలను నిలిపివేసిన సిఐ, రోడ్డు పక్కన అక్రమంగా బంకులు వేస్తున్న తెలుగు తమ్ముళ్ళు..అధికారం వచ్చిన మూడు నెలలకే దౌర్జన్యాలంటున్న ప్రజలు అన్న ప్రభాతవార్త కథనంపై డోన్ డిఎస్పీ శ్రీనివాసులు స్పందించారు. ప్యాపిలి సర్కిల్ కార్యాలయంలో సోమవారం ఏర్పాటు చేసిన పాత్రికేయుల సమావేశంలో ఆయన మాట్లాడుతూ కోళాయి కోసం ఆర్అండ్‌బి రోడ్డును తవ్వడం, డివైడర్‌ను పగులకోట్టడంపై ఆర్అండ్‌బి అధికారులు పిర్యాదు చేస్తే సంబంధిత వ్యక్తులపై కేసులు నమోదు చేస్తామని తెలిపారు. రోడ్డు పక్కన అక్రమంగా వేసిన బంకును తోలగించామని పేర్కొన్నారు. ప్రజా జీవనానికి ఆటంకం కలిగించి శాంతిభద్రతలకు విఘాతం కలిగిస్తే కేసులు నమోదు చేసి జైలుకు పంపుతామని హెచ్చరించారు. ప్రభుత్వ ఆస్తులను ద ్వంసం చేయడం నేరమని గుర్తు చేశారు. శాంతిభద్రతల పరిరక్షణకు ప్రజలు సహకరించాలని కోరారు. కుళాయి కోసం ఆర్అండ్‌బి రోడ్డును తవ్వడం, డివైడర్‌ను తోలగించడం, అక్రమంగా బంకులు వేయడాన్ని వెలుగులోకి తీసుకుని వచ్చిన ప్రభాతవార్తను ప్రజలు అభినందించారు. ఈ సమావేశంలో ప్యాపిలి సిఐ వెంకటరామిరెడ్డి, డోన్ రూరల్ ఎస్సై రాకేష్ తదితరులు పాల్గొన్నారు.

# రైల్వే పనుల్లో అలసత్వం వహించద్దు

**- బిజెపి నియోజకవర్గ కన్వీనర్ విష్ణువర్ధన్‌రెడ్డి**



**తుంగభద్ర(మంత్రాలయం), ఆగస్టు 26, ప్రభాతవార్త:**
మండల పరిధిలోని మంత్రాలయంరోడ్(తుంగభద్ర) రైల్వే స్టేషన్‌లో జరుతున్న పనుల్లో అధికారులు అలసత్వం వహించరాదని బిజెపి నియోజకవర్గ కన్వీనర్ విష్ణువర్ధన్‌రెడ్డి అన్నారు.సోమవారం రైల్వే అధికారులతో సమావేశమయ్యారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ దక్షిణ భారతదేశంలో రెండో తిరుపతిగా పేరుగాంచిన మంత్రాలయం పుణ్యక్షేత్రానికి ప్రతినిత్యం వందల సంఖ్యలో భక్తులు రైళ్ళలో వస్తుంటారన్నారు.ప్రయాణికులకు,భక్తులకు రైల్వే స్టేషన్‌లో మౌళిక వసతుల కల్పణకు కేంద్ర ప్రభుత్వం సుమారు రూ.3 కోట్లు మంజూరు చేసిందన్నారు.రైల్వే స్టేషన్‌లో తాగునీరు, ఆర్ఓప్లాంట్, ఆహార నాణ్యత తదితర అంశాలపై అధికారులతో చర్చించారు. అదేవిధంగా కోసిగి రైల్వే స్టేషన్ సమీపంలో ఫ్లైఓవర్ వంతెన ఏర్పాటు చేయాలన్నారు.ఈ కార్యక్రమంలో రైల్వే అధికారులు గుంతకల్ సిసిఐ జాఫర్‌ఖాన్,ఎలక్ట్రికల్ ఎస్ఎస్ఈ ఎండి ఇర్ఫాన్, ఐఓడబ్ల్యూ తేజేశ్వర్‌రెడ్డి,టెలికాం జెఈ వాష్నిక్ బిజెపి నాయకులు బంగారయ్య,శ్రీరామకోటిరెడ్డి తదితరులు పాల్గొన్నారు.

# సమస్యల పరిష్కారానికి పోలీసుల సేవలు అందించడంలో ముందుంటాం

**: మట్కా, నాటుసారా, గంజాయి, బెల్టుషాపు, రేషన్ మాఫియాపై నిఘా**
**: రాత్రి సమయంలో ప్రతిరోజు వాహనాల తనిఖీలు : డిఎస్పీ రామాంజి నాయక్**



**ఆత్మకూరు,ఆగష్టు26,ప్రభాతవార్త:** పోలీసు స్టేషన్‌కు వచ్చే ఫిర్యాదు దారుల పట్ల గౌరవంగా ఉంటూ సమస్యల పరిష్కారానికి పోలీసు సేవలు అందించే విదంగా ముందుంటామని ఆత్మకూరు పోలీసు సబ్ డివిజన్ అధికారి ఆర్.రామాంజి నాయక్ అన్నారు. సోమవారం పట్టణంలోని డిఎస్పీ కార్యాలయంలో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో మాట్లాడుతూ శాంతిభద్రతలపై పట్టుసాదించే విదంగా పోలీసులు పనిచేస్తామని అన్నారు. ఆసాంఘిక శక్తులకు కొమ్ముకాసే అక్రమార్కులపై ప్రత్యేక టీమ్‌లను ఏర్పాటు చేస్తామని చెప్పారు. నాటుసారా, మట్కా, రేషన్ మాఫియా, గంజాయి వంటి ఆసాంఘిక కార్యక్రమాలకు పాల్పడితే జైలు శిక్ష తప్పదని తెలియజేశారు. నందికొట్కూరు, ఆత్మకూరు సర్కిల్ పరిధిలో ప్రతి రోజు రాత్రి సమయంలో తనిఖీలు నిర్వహిస్తామన్నారు. మైనర్ బాలురు వాహనాలు నడుపుతూ పట్టుపడితే కేసులు తల్లిదండ్రులపై పెడతామని హెచ్చరించారు. వ్యబిచార గృహాలు, సైబర్ క్రైమ్, జూదం ఆత్మహత్య కేసులు త్వరతగతిన పూర్తి చేస్తామన్నారు. గ్రామీణ ప్రాంతాలో జరిగే ఆసాంఘిక కార్యక్రమాలపై గ్రామ ప్రజలు పోలీసుల దృష్టికి తీసుకురావాలన్నారు. నేరాలు జరిగే ప్రదేశాలలో సీసీ కెమెరాలు ఏర్పాటు చేసి ప్రజలకు సేవలు అందిస్తామన్నారు. ఈ సమావేశంలో ఆత్మకూరు రూరల్ సిఐ సురేష్‌కుమార్‌రెడ్డి, ఇంచార్జీ ఎస్ఐ చంద్రశేఖర్ తదితరులు పాల్గొన్నారు.

# దొంగతనానికి వచ్చిన దొంగకు నిరాశ

**- పాత ట్రంకు పెట్టెను గుర్తించకపోవడంతో రూ.8లక్షలు సేఫ్**

**బనగానపల్లె, ఆగస్టు26, ప్రభాతవార్త:**
బనగానపల్లె పట్టణంలోని సబ్ పోస్టాఫీస్‌లో దొంగలు పడి డబ్బులు కనిపించకపోవడంతో నిరాశ పడి వెళ్లిపోయిన సంఘటన చోటు చేసుకుంది. అర్బన్ సీఐ కృష్ణయ్య యాదవ్ తెలిపిన వివరాల మేరకు పట్టణంలోని సబ్ పోస్టాఫీస్‌కు శనివారం సెలవు కావడంతో ఖాతాదారులు డిపాజిట్ చేసిన రూ.8.16లక్షల నగదు ఆఫీస్‌లోనే ఉంచడం జరిగిందన్నారు. అయితే సోమవారం స్వీపర్ యధావిధిగా కార్యాలయాన్ని శుభ్రం చేసేందుకు రాగా ఆఫీస్ వెనుక ఉన్నటువంటి డోర్ తాళాలు పగలగొట్టి ఉండటాన్ని గుర్తించడం జరిగిందన్నారు. ఈ విషయాన్ని పోస్ట్‌మాస్టర్‌కు సమాచారాన్ని అందించడంతో ఆయన కార్యాలయానికి వచ్చి దొంగతనం జరిగినట్లు గుర్తించి పోలీసులకు సమాచారం ఇచ్చాడన్నారు. దొంగలు పడినట్లు గుర్తించిన పోలీసులు కర్నూలు నుంచి డాగ్‌స్క్వాడ్, నంద్యాల నుంచి క్లూస్ టీమ్ సిబ్బందితో సంఘటన స్థలానికి చేరుకున్నారు. సిబ్బంది ఆఫీస్‌లోకి వెళ్లేసరికి పాత ట్రంకు పెట్టెలో ఉన్నటువంటి రూ.8.16లక్షల నగదు అలానే ఉందని తెలిపారు. పోస్టాఫీస్‌లో దొంగలు పడిన విషయం వాస్తవమని, నగదు కోసం దొంగ అన్ని చోట్లు శోధించినట్లు సీఐ తెలియజేశారు. పాతట్రంకు పెట్టెలో నగదు ఉండకపోవచ్చని భావించి దానిని చూడకుండా దొంగ వెళ్లిపోయినట్లు సీఐ తెలిపారు. పట్టణ ప్రజలు ఎవరైనా బయట ఊర్లకు వెళ్లినప్పుడు ఇంట్లో విలువైన వస్తువులు ఉంచుకోకూడదని ఆయన తెలపడం జరిగింది. అలా ఊర్లకు వెళితే స్తానిక పోలీసులకు సమాచారం అందిస్తే వారి ఇంటి పై పోలీసుల నిఘా ఉంచుతామని సీఐ కృష్ణయ్య యాదవ్ తెలియజేశారు.



# యాగంటి శ్రీ ఉమామహేశ్వరస్వామిని దర్శించుకున్న జిల్లా కలెక్టర్ రాజకుమారి



**బనగానపల్లె, ఆగస్టు26, ప్రభాతవార్త:**
మండలంలోని ప్రముఖ శైవక్షేత్రమైన యాగంటి శ్రీ ఉమామహేశ్వరస్వామి అమ్మవార్లను సోమవారం నంద్యాల జిలా ్ల కలెక్టర్ జి.రాజకుమారి దర్శించుకున్నారు. ముందుగా కలెక్టర్ ఆలయానికి చేరుకోగానే ఆలయ ఈవో బి.చంద్రశేఖర్‌రెడ్డి, ఆలయ అర్చకులు పూర్ణకుంభంతో ఆలయ మర్యాదలతో స్వాగతం పలికారు. తదనంతరం కలెక్టర్‌చే స్వామివారికి ప్రత్యేక పూజలు నిర్వహింపజేశారు. తదనంతరం ఆలయ అర్చకులు కలెక్టర్‌కు స్వామివారి తీర్థప్రసాదాలతోపాటు స్వామివారి జ్ఞాపికను అందించి వేద ఆశీర్వచనలు అందించారు. ఈ కార్యక్రమంలో ఆలయ అర్చకులు మహేష్ శర్మ, సత్యనారాయణ శర్మ, చిన్నా, దేవుడు, ప్రవీణ్ శర్మ, ఆలయ సిబ్బంది ప్రసాద్, రమేష్, యాగంటిపల్లె బండి మౌలీశ్వరరెడ్డి, నాగిరెడ్డి, శేఖర్, శివరామిరెడ్డి తదితరులు పాల్గొన్నారు.

# వైభవంగా శ్రీ ఉమామహేశ్వరస్వామికి పల్లకి మహోత్సవం

**బనగానపల్లెరూరల్, ఆగస్టు26, ప్రభాతవార్త:**



బనగానపల్లె మండలంలోని ప్రముఖ శైవక్షేత్రమైన యాగంటి శ్రీ ఉమామహేశ్వరస్వామి ఆలయం నందు సమవారం సందర్భంగా వైభవంగా పల్లకి మహోత్సవాన్ని నిర్వహించారు. ఈ మేరకు ప్రదోషకాల ప్రతే ్యక పూజల అనంతరం శ్రీస్వామి అమ్మవార్ల ఉత్సవమూర్తులను అందంగా అలంకరించి పల్లకి నందు కూర్చుండజేసి నందిమండపంలో వేంచేపుచేసి ప్రత్యేక పూజల అనంతరం ఆలయ ప్రాంగణంలో శ్రీస్వామి అమ్మవార్లకు శాస్త్రోక్తంగా మరియు వైభవోపేతంగా పల్లకి సేవ నిర్వహించారు. అనంతరం అక్కడికి వచ్చిన భక్తులకు శ్రీస్వామి వారి తీర్థప్రసాదాలను అందజేశారు. ఈ కార్యక్రమంలో ఆలయ కార్యనిర్వహణాధికారి బి.చంద్రశేఖర్‌రెడ్డి, పాతపాడు సర్పంచ్ బెడదల మహేశ్వరరెడ్డి, ఆలయ ప్రధాన అర్చకులు మహేష్ శర్మ, సత్యనారాయణ శర ్మ, లోకనాథ్ శర్మ, దేవుడు, రాఘవేంద్ర శర్మ, ఆలయ సిబ్బంది రమేష్ బాబు, ప్రసాద్ తదితరులు పాల్గొన్నారు.

# అక్రమంగా గ్రావెల్‌ను తరలిస్తున్న టిప్పర్ల సీజ్



**ప్యాపిలి ఆగస్టు26ప్రభాతవార్త:** ప్యాపిలి మండలంలోని నల్లబల్లి కొండల నుండి అనుమతులు లేకుండ అక్రమంగా గ్రావెల్‌ను తరలిస్తున్న టిప్పర్లను పట్టుకుని సీజ్ చేసినట్లు సిఐ వెంకటరామిరెడ్డి తెలిపారు. అక్రమంగా గ్రావెల్‌ను తరలిస్తున్న ఐదు టిప్పర్లను స్వాధీనం చేసుకుని పోలీసుస్టేషన్‌కు తరలించామని పేర్కొన్నారు. అక్రమంగా గ్రావెల్‌ను తరలించడం చట్టరీత్యా నేరమని, కేసులు నమోదు చేస్తామని, ప్యాపిలి సర్కిల్‌లో ఎటువంటి అనుమతులు లేకుండ గ్రావెల్‌ను తరలించే వాహనాలను సీజ్ చేసి కేసు నమోదు చేస్తామని హెచ్చరించారు. అక్రమ రవాణ సమాచారాన్ని ప్రజలు అందించి పోలీసులకు సహకారం అందించాలని కోరారు.

# క్రాస్ రెగ్యులేటర్ నుంచి 30 వేల క్యూసెక్కుల నీటి విడుదల

**పాములపాడు, ఆగష్టు 26, ప్రభాతవార్తః**
పోతిరెడ్డిపాడు హెడ్‌రెగ్యులేటర్ నుంచి శ్రీశైలం కుడిగట్టు ప్రధాన కాల్వ ద్వారా బానకచర్ల క్రాస్‌రెగ్యులేటర్ వద్దకు 30 వేల క్యూసెక్కుల నీరు వచ్చి చేరుతుంది. అక్కడి నుంచి జిఎన్ఎస్ఎస్ కాల్వకు 14 వేల క్యూసెక్కులు, వెలుగోడు జలాశయానికి వెళ్లె తెలుగుగంగ ఉప కాల్వకు 11 వేల క్యూసెక్కులు, కెసిసి ఎస్కేప్‌చానల్ కాల్వకు 5 వేల క్యూసెక్కుల నీటిని విడుదల చేస్తున్నట్లు తెలుగుగంగ ఏఈ దేవేంద్ర సోమవారం వెల్లడించారు.



# గిరిజన ఆశ్రమ పాఠశాలను తనిఖీచేసిన ఎమ్మెల్యే విరూపాక్షి

**- నూతన భవనాల కోసం కృషి చేస్తానన్న ఎమ్మెల్యే**

**ఆలూరు రూరల్, ఆగస్టు26, ప్రభాతవార్త:**
ఆలూరు పట్టణంలో హట్టిబెళగల్ రోడ్డులోని గురుకుల గిరిజన ఆశ్రమ పాఠశాలను ఆలూరు ఎమ్మెల్యే విరూపాక్షి సోమవారం తనిఖీ చేసి విద్యావిధానం పై స్వయంగా విద్యార్థులను అడిగి తెలుసుకున్నారు. ఆలూరులో గిరిజన బాలికల పాఠశాలను ఇటీవలే అధికారులు తుగ్గలికి తరలించాలని చూడగా విద్యార్థుల తల్లిదండ్రులు అడ్డుకున్నారు. దీని పై జిల్లా అధికారులతో ఎమ్మెల్యే మాట్లాడారు. గిరిజన బాలికల పాఠశాలకు నూతన భవనాల మంజూరుకు నిధులు ఇవ్వాలని కోరారు. విద్యార్థులు ఏదైనా సమస్య ఉన్నా నేరుగా తనకే ఫోన్ చేయవచ్చునని ఎమ్మెల్యే వారికి ఫోన్ నంబర్ ఇచ్చారు. అనంతరం వంట మనుషుల కమిటీ వర్కర్స్ ఏళ్ల తరబడి ఇక్కడే మెస్ విధానంలో చాలిచాలనీ వేతనంతో వంట మనుషులుగా పనిచేస్తున్నామని ఏడాది ఒకసారి కూడా వేతనాలు ఇవ్వడంలేదని దీంతో కుటుంబ పోషణ భారంగా మారిందని తమను ఆప్కాస్ విధానంలోకి మార్పుచేసి న్యాయం చేయాలని ఎమ్మెల్యే విరూపాక్షి వినతిపత్రం అందజేశారు. వారి సమస్యను రాష్ట్ర గిరిజన సంక్షేమ శాఖ కమిషనర్ దృష్టికి తీసుకువెళ్లి న్యాయం జరిగేలా చూస్తామని హామీ ఇచ్చారు. అలాగే సమస్యల పై ప్రిన్సిపాల్‌ను అడిగి తెలుసుకున్నారు. భోజనం గదిని పరిశీలించి విద్యార్థులకు నాణ్యమైన భోజనం అందించాలని సూచించారు. ఈ కార్యక్రమంలో ఆలూరు మండల వైసీపీ కో కన్వీనర్ వీరేష్, నాయకులు నాగేంద్ర, దేవరాజు, రాముడు, ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

